VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 203

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు 44 00	----	రు 58 00
6 నెలలకు	రు. 22 00	----	రు. 29 00
3 నెలలకు	రు 11-25	----	రు 14-50
1 నెలకు	రు 3-75	----	రు. 5-00

విశాలాంధ్ర

సంపుటి 18. సంచిక 137] విజయవాడ 14—8—1968 బుధవారం [6 పేజీలు 12 పై.

మధ్యప్రదేశ్ యస్. యస్. పి. మంత్రుల రాజీనామాల విరమణ

భోపాల్, ఆగస్టు 13

గత జూన్‌మాసంలో మధ్య ప్రదేశ్ మంత్రివర్గంనుంచి రాజీనామా చేసిన ఇద్దరు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు తిరిగి మంత్రివర్గంలో చేరుతారు.

ఈ విషయాన్ని నేడు మధ్యప్రదేశ్ రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ యూనిట్, ముఖ్యమంత్రి శ్రీ గోవింద్ నారాయణసింగ్‌కు తెలియజేసింది.

కంపెనీ విరాళాలలో కాంగ్రెస్‌పార్టీ అగ్రతాంబూలం

లోక్‌సభకు పారిశ్రామిక అభివృద్ధి మంత్రి సమాచారం

గత ఆరేండ్లలో కాంగ్రెసుకు రు. 2 కోట్లకు పైగా లభ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఈ సంవత్సరం పి బవరితో ముగిసిన గత ఆరు సంవత్సరాలలో కంపెనీల విరాళాలలో హెచ్చుభాగం 2 కోట్ల పైచిలుకు మొత్తం లభించింది కాంగ్రెస్‌పార్టీకే. ఆ తరువాత స్థానం స్వతంత్రపార్టీది. ఈ సమాచారాన్ని పారిశ్రామిక అభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీకి 2కోట్ల 5లక్షల 24,793 రూపాయల మొత్తం, స్వతంత్రపార్టీకి 46 లక్షల 2 553 రూపాయల మొత్తం. మహారాష్ట్ర గోమంతక్ పార్టీకి రు. 2 75.5.00 ఇస్తాన్ ముస్లింలీగ్‌కు రు1.79 870ఇ. జనసంఘానికి రు. 1 20, 390ల మొత్తం విరాళంగా యిచ్చాయి.

47 పార్టీలకు, సంస్థలకు లభించిన విరాళాల మొత్తం రు. 2. 59,70, 797ఇ అని మంత్రి తెలియజేశారు.

సాధారణ ఎన్నికల అనంతరం సంవత్సరంలో యీ విరాళా. మొత్తం గణనీయంగా పెరిగింది.

1962.63. 1967.68 సంవత్సరాల మధ్య కాంగ్రెస్‌కు లభించిన మొత్తం రు61 26 లక్షల నుంచి రు 70 94 లక్షలకు స్వతంత్ర పార్టీకి లభించిన మొత్తం రు. 13.13 లక్షలనుండి రు.24.53 లక్షలకు పెరిగింది.

భారతదేశంలోని పాకిస్తానీ రిజిస్టర్డ్ కంపెనీల వారిచ 1965.66, 1966.67-లో పాకిస్తాన్ ముస్లింలీగుకు రు. 1.79 లక్షల విరాళం అందజేశాయి. ఇండియన్ ముస్లిం లీగ్‌కు 1963 లో విరాళంగా లభించింది ఒక్క వెయ్యి రూపాయలు మాత్రమే.

మిగతా లక్షరూపాయలకు లోపు మాత్రమే విరాళాలు పొందిన పార్టీలలో ప్రజాసోషలిస్టు పార్టీ (రు. 66.607 ఇ). కమ్యూనిస్టుపార్టీ (రు. 8.753 ఇ). యస్. యస్ పి. (రు. 24.520 ఇ) వున్నవి.

ప్రభుత్వాదాయంలో ఎక్కువభాగం ఉద్యోగులకే

శ్రీ వి. బి. రాజు వెల్లడి

కర్నూలు, ఆగస్టు 13

ప్రభుత్వానికి భూమిపై పన్నులద్వారా రు. 200 కోట్లు ఆదాయం వస్తుందని, రెవెన్యూశాఖలో ఉద్యోగుల జీతాల క్రిందనే దాదాపు రు. 110 కోట్లు అవుతుందని, రోస్ ఎంప్లాయీస్ సమితి సభ్యుల సమావేశంలో నిన్న మాట్లాడుతూ రాష్ట్రరెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో కొంతమంది పెద్ద భూస్వాములు కొన్ని వేల రూపాయలలో భూమి ఎన్ను బడాయిన వున్నారని, పేదరైతాంగం తమ పన్నులను చెల్లించిందని ఆయన అన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, దేశంలో వ్యాపారులు, రాజకీయ వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే, సమాజంలో బాగుపడ్డారని శ్రీ రాజు అన్నారు.

400 రూపాయల వంతాదించుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా అధిక వేతనాలను కోరుతున్నారు. దేశాలవారిగా ఎన్. జి. వో లకు జీతాలు పెంచినట్లుగానే వారు ఇంగా తమ జీతాలు పెంచుమంటై ఆందోళన చేస్తున్నారని శ్రీ రాజు అన్నారు.

నిబంధనల మేరకే పని

రాష్ట్ర విద్యుత్‌శాఖ ఉద్యోగుల నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 13

నష్టపోయినందుకు ఒకటవ తేదీ నుండి నిబంధనలకు మేరకే పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ విభాగానికి చెందిన విద్యుత్ బోర్డు ఉద్యోగులు నిర్ణయించారు.

ఈ నిర్ణయాన్ని నేడు ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ అసోసియేషన్ చేసింది.

నిబంధనల మేరకే పని తమపై పడుతున్న పనిభారాన్ని అధికారులు తొలగించే వరకు జరుగుతుంది.

కాంతిదేశాయ్ వ్యవహారం అంతర్గత సమస్య

లోక్‌సభలో పరిశ్రమల మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

డొన్యార్ కంపెనీలో శ్రీ మూర్జాదేశాయ్ పుత్రుడు కాంతిలాల్‌దేశాయ్ ఉద్యోగ వ్యవహారాలంతా ఆ కంపెనీ మేనేజ్‌మెంటు అంతర్గత సమస్యలనీ, ఆ కంపెనీ ఉద్యోగిగా శ్రీ క్రాంతి దేశాయ్ మంత్రులతోను, అధికారుల సాయంతో కంపెనీ వ్యవహారాలను ఏమైనా నడిపారో తెలుసుకోవడం సాధ్యం కాదని శ్రీ మధుదండవతే సమాధానంగా పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో అన్నారు.

సమరశీల వ్యవసాయ కార్మికోద్యమం

దేశవ్యాపితంగా నిర్మించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 12

దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికసంఘాన్ని నిర్మించడానికి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నిశ్చయించింది వ్యవసాయ కార్మిక ప్రయోజనాల రక్షణకు సమరశీలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి సత్వరమే, నిరంతర ప్రయత్నాలు చేయవలసిందిగా రాష్ట్రశాఖలకు, స్థానికశాఖలకు ఆదేశం యిస్తూ జాతీయసమితి తీర్మానించింది.

జాతీయ సమితి సమావేశం ఆగస్టు 1 నుండి 8 వరకు న్యూఢిల్లీలో జరిగింది.

అఖిలభారత వ్యవసాయ కార్మికోద్యమం పై జాతీయసమితి ఒక తీర్మానం చేస్తూ వ్యవసాయ కార్మికసంఘాలు నిర్మాణానికి అన్నిస్థాయిలలోనూ పూర్తి బాధ్యతవహించే కార్యకర్తలను నియమించవలసిందిగా రాష్ట్ర సమితులకు జిల్లా శాఖలకు ఆదేశం యిచ్చింది.

ఈ ఉద్యమాన్ని నడిపించే పూర్తిబాధ్యత ప్రత్యేకంగా వంకాట్, యు. పి. బీహార్, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ఎదేశ్ తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలో రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులకిగానీ, లేక రాష్ట్ర కార్యవర్గంలో సీనియర్ సభ్యులకిగానీ అప్పగించాలని తెలిపింది.

వ్యవసాయ కార్మికులను సమీకరించడానికి వారి ఆందోళనను నిర్వహించడానికి వీలుగా పాలేళ్ళ అధిక వేతనాల సమస్యను మొత్తం సమస్యగా తీసుకోవాలని జాతీయ సమితి సలహా యిచ్చింది.

సాగుకు లాయికీ అయిన ప్రభుత్వ

(మిగతా నవ పేజీలో)

మంత్రుల విదేశ పర్యటనలు

మూర్జీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

అవసరాన వస్తుంటే అందజేసే ఆహ్వానాలను నిరుత్సాహపర్చడమే ప్రభుత్వ ఉద్దేశం అని శ్రీ బంగా విహారీదాస్ అడిగిన ఒక ప్రశ్నకు నేడు రాజ్యసభలో ఉపప్రధాని శ్రీ దేశాయ్ సమాధాన మిచ్చారు.

శ్రీ దాసు యిద్దరు మంత్రులకు ఏ పోస్టులు నిరాకరించడం ఎందుకు జరిగిందని ప్రశ్నించాడు.

"అనధికార సంస్థలు అందజేసే ఆహ్వానాల స్వీకారాన్ని ప్రోత్సహించడానికి మా ప్రభుత్వ అభిప్రాయం మేము దానిని ప్రోత్సహించ గోరడంలేదు" అని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన మరో ఉప ప్రశ్నకు సమాధానంగా ఆయన మంత్రులు కాంగ్రెసువారైనా, మరొకరైనా తమ విధానమిదే నన్నారు.

జెకోస్లోవేకియా పరిణామాలు

రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, ఆగస్టు 13

జెకోస్లోవేకియా స్వాతంత్రోద్యమాన్ని సోవియట్‌నుంచి వేరుపడడంగానీ, ఎక్కిన రాష్ట్రాలలో చేరడంగానీ-అంతరంగానీ అని శ్రీ రాజగోపాలాచారి యీ వారం తమ స్వరాజ్యపత్రికలో వ్యాఖ్యానించారు.

జెకోస్లావేకియా పరిణామాలకు మూలం అంతకంటే లోతైనది. అది ప్రపంచ కాంతికి దోహదకారి. అది కమ్యూనిజంలోనే వస్తున్న మార్పు అని ఆయన నిర్వచించారు.

కంపెనీ విరాళాలు

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం ఆగస్టు 22, 23 లలో సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 13

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి నిర్మాణ వ్యవహారాల ఉపసంఘ సమావేశం (ఆర్గనైజేషనల్ సబ్‌కమిటీ) యీనెల 20, 21 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ సమావేశానికి అన్ని జిల్లా సమితుల కార్యదర్శులు హాజరు కావాలని ప్రదేశ్ పార్టీ కార్యాలయం వారు కోరుతున్నారు.

పార్టీ ప్రదేశ్ కార్యవర్గ సమావేశం 22 23 తేదీలలో హైదరాబాద్‌లోనే జరుగుతుంది అని కార్యదర్శి శ్రీ వీరం రాజేశ్వరరెడ్డి తెలియజేస్తున్నారు.

కంపెనీ విరాళాలు వెదజల్లుతున్న గుత్తపెట్టుబడిదారీ వర్గం

— శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో

సబ్సిడీల దిగుమతి కూడా తప్పనిదుస్థితి

రాజ్యసభలో సభ్యుల ఆగ్రహం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

1967.68 సంవత్సరంలో అక్షరాలా ఇరవై ఆరువేల రూపాయల విలువగల సబ్సిడీ విదేశాలనుండి దిగుమతి చేసుకొన్న దుస్థితిపై వరుసగా నేడు రాజ్యసభలో విచారించారు.

ఇంతలో వైద్యసంబంధమైన సబ్సిడీల విలువ రూ. 21,001 ఇ. గృహోపకరణమైన సబ్సిడీల విలువ రు.21వేలని రసాయనాల మంత్రి శ్రీ ఆశోక్ మెహతా అందకు ముందు ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు

దేశంలో సబ్సిడీ వుత్పత్తి తగినంతగా వున్నప్పుడు దిగుమతి చేసుకోవడంపై సభ్యులు అనేక వుప ప్రశ్నలు కురిపించారు.

మార్కెట్టులేక దేశంలో అనేక సబ్సిడీ ఫ్యాక్టరీలు మూతపడుతున్నవని యిది మా అన్నాయపని. పెద్ద ఎత్తుమార్పులకు వలసే ముడి పదార్థం యిచ్చే విషయంలో చిన్న పరిశ్రమదారులకు వసతి కల్పించాలని శ్రీ అర్జున్ అర్జీ కోరారు.

కృత్రిమ రసాయనాల వుత్పత్తి ద్వారా సబ్సిడీ దిగుమతులను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రసాయనాల సహాయమంత్రి శ్రీ కె రఘురామయ్య సభ్యుడు దివ్యూటీ చైర్మన్ శ్రీ ఎం వాయలెట్ అల్వా సమాధానం చెప్పే ముందు సభ్యుని ప్రశ్నకు జాగ్రత్తగా నిర్దిష్టమైన సమాధానం యిస్తానని మందలించారు.

ఈ సంవత్సరం జూన్ 30 వ తేదీన ఎ. యస్. 430 క్రింద అనుకూలా వద్దనున్న రూపాయల మొత్తం రూ 366 కోట్లని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అచ్యుతమేనన్ ప్రశ్నకి ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి సమాధాన మిచ్చారు.

ఇందులో భారత ప్రభుత్వానికి అప్పులు గ్రాంట్ల విలువ రు. 185కోట్లు కేటాయించబడినవని. రు. 85 కోట్లు కూలీ తక్కువకింద అమెరికా రాయితీల కార్యాలయంనుండే సరఫరాయినట్లు కేటాయించినట్లు శ్రీ దేశాయ్ చెప్పారు.

1956 నుండి యింతవరకు ఈ విధంగా అమెరికా చేసిన అప్పులు రు. 153 6 కోట్లని శ్రీ దేశాయి తెలిపారు.

చివరకు గుడ్డల ఎగుమతుల పెంచడానికి అనకాలాలు సరిపోలేదని విమర్శించారు ఒక ఎన్నికల వర్గం విధానాలు వెనుకటివలెనే వాణిజ్య శాఖ మంత్రి శ్రీ జగజీవన్ చెప్పారు.

కరువుప్రాంతాల పర్యటనకు కేంద్ర అధికారులు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 13

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటనకు కేంద్ర అధికారుల బృందం రానున్నదని నేడు యిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి ఈ రోజే ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. కరువు నివారణకు మూగర్య జరపవలసిన పని యోగించుకోవలసిన అవసరతను, అందుకు సరిపోను రిగ్ యంత్రాలను విదేశాలనుండి దిగుమతి చేసుకొని త్వరలో పని ప్రారంభించాలిందిగా కేంద్రానికి సూచించానని ఆయన అన్నారు.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఏర్పడిన కరువు పరిస్థితిని నివారించడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్‌ను కలుసుకున్నారు.

అనంతపురం జిల్లాలో ఏటా కరువుకు గురవుతున్న తాలూకాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన పథకం అమలుకు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా జగజీవన్ రామ్‌ను ముఖ్యమంత్రి కోరినట్లు తెలుస్తోంది.

కేంద్ర ప్రభుత్వ పరిశీలన బృందం సమర్పించిన నివేదిక ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది.

కేరళ భవనాల పన్నుచట్టం

రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

1961 వ సంవత్సరపు కేరళ భవనాల పన్ను చట్టం రాజ్యాంగ విరుద్ధమైనదని నేడు సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది.

కళాశాలలలో యోగాసనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

కళాశాల విద్యార్థులకు యోగాసనాలు బోధించబడుతున్నాయి.

ఈ సంవత్సరం కళాశాలలోని క్రీడా బోధకులో ఒక భాగంగా యోగాసనాలను ప్రవేశపెట్టబడుతున్నాయి.

విద్యా సంస్థలకు యీ విషయంపై ప్రభుత్వం బోధన ఏర్పాట్లు చేయవలసి వస్తుంది

హైదరాబాద్‌లో

రిజర్వు బ్యాంకు ముందు నిరశన

మేనేజిమెంటు నిర్లక్ష్య వైఖరికి నిరసనగా

హైదరాబాదు, ఆగస్టు 13

అఖిల భారత స్థాయిలో ఆలిండియా రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు నేడు హైదరాబాద్‌లో రిజర్వు బ్యాంకు ఎదుట నేడు శ్రీయుతులు వి. వి. కృష్ణ, వి. హెచ్. వెంకటేశ్వర్లు, టి. ఎస్. ఎస్ మూర్తి, డి. సూర్యనారాయణ, ఎస్. రాదేశం, యు. సత్యనారాయణ, డి. ఎస్. మూర్తి, ఆర్. బాలసుబ్రహ్మణ్యన్, ఎం. ఎస్. శేషు వి. రామచంద్రరావు, వి. కృష్ణారెడ్డి, కె. వి. భద్రయ్య ప్రభృతులు 12 గంటలపాటు నిరాహార దీక్ష చేస్తున్నారు.

ఆలిండియా రిజర్వు బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ గత కొన్ని మాసాలుగా వారి న్యాయమైన కోర్కెల సాధన కొరకు, అవార్డు అమలుకు, రిజర్వు బ్యాంక్, అధికారులు, అఖిల భారత కన్సిలియేషన్ సమావేశంలో యిచ్చిన హామీలకు మేనేజ్‌మెంటు తమ ఉద్యోగులపై చూపే వివక్షత దృష్టికి గతంలో అనేకమార్లు రాయబారాలు జరపడం కాంతియుత పద్ధతులు అవలంబించినవి వ్యక్తంచేయడం, యింతేగాక, అనేక విధాల కాంతియుత పరిష్కారానికి ఉద్యోగులు తమ శక్తిమేరన లేకుండా పని చేశారు. కాని ఉద్యోగులు ఎన్ని ఆందోళనలు జరిపినప్పటికీ, అధికారులనుండి, ఏవిధమైన సానుకూల సమాధానము రాకపోవడమే గాక, తమకేమి పట్టనట్లు బాధ్యతా రహితంగా వ్యవహరించారు.

ఉద్యోగులు విసిగి వేసారి దీర్ఘకాల నిరాహార దీక్షకు పూనుకోవలసి వచ్చిందని రిజర్వు బ్యాంకు ఉద్యోగుల కార్యదర్శి వి. కృష్ణారెడ్డి అన్నారు.

ఈ నిరాహారదీక్షను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, రిజర్వుబ్యాంకు ఉద్యోగులకు తమ సంఘీభావాన్ని, సద్భావను తెలుపుటకు నేటి సాయం కం 5.30 గంటలకు రిజర్వుబ్యాంకు ఎదుట అందరగారాలోవున్న తమ ఉద్యోగులంతా కలసి ఒక ప్రదర్శన జరిగాయి.

2500 కు పైగా శతాయుష్మంతులు

ఉక్రెయిన్ రిపబ్లిక్‌లో

మాస్కో, ఆగస్టు 13

ఉక్రెయిన్ రిపబ్లిక్‌లో దాదాపు 2500 మంది శతాయుష్మంతులు వున్నారని నేడు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఇటీవల జరిగిన లెక్కల ప్రకారం సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఎక్కువ సంఖ్యలో వృద్ధులున్నారు. అనగా ఆ పట్టణం జనాభా 16,00,000 మందిలో 110,000 మంది 60 సంవత్సరములకు పైబడినవారే.

కాంగ్రెస్ కార్యవర్గంలో వాదోపవాదాలు

ప్రభుత్వ బిల్లుకు పాటిల్, సి. బి. గుప్తా, అతుల్యాఘోష్‌ల తీవ్ర ప్రతిఘటన

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రాజకీయ పార్టీలకు కంపెనీలు యిచ్చే విరాళాలమీద నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం తెస్తున్న బిల్లును కాంగ్రెస్ కోశాధికారి శ్రీ యస్. కె పాటిల్ నిన్నటి కేంద్ర కార్యవర్గ సమావేశంలో గట్టిగా వ్యతిరేకించారు.

ఈ సమస్యపై కార్యవర్గంలో దాదాపు తర్జనభర్జనలు జరిగాయి. చివరకు తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి వదిలారు. అంటే సెలక్టు కమిటీ స్థాయిలో ప్రభుత్వం తెస్తున్న బిల్లును మార్చాలని అనుకున్నారు. బీహార్, బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లలో మధ్యంతర ఎన్నికలు వస్తున్న దృష్ట్యా కేంద్రం తొందరపడి ఈ బిల్లును తేకూడదని కొందరు అన్నారు.

ఈ బిల్లును వ్యతిరేకించడంలో యస్. కె. పాటిల్‌తో శ్రీ అతుల్యఘోష్, శ్రీ సి. బి. గుప్తాలు గొంతు కలిపారు.

కంపెనీ విరాళాలమీద ప్రభుత్వం నిషేధం విధించడంవల్ల రాజకీయాలలో దొంగడబ్బు ప్రాబల్యం అధికం అవుతుందని, విదేశాల నుంచి సాయంపొందే కమ్యూనిస్టుల కిది లాభదాయకం కాగలదని అన్నారు.

కంపెనీల విరాళాలమీద నిషేధం పెట్టే బదులు, యిస్తున్న విరాళాలు యిస్తున్న పద్ధతిని క్రమబద్ధం చేయడం మంచిదని పాటిల్‌వర్గం వాదించింది.

కమ్యూనిస్టులకేగాక, కొన్ని మితవాద పార్టీలకు కూడా అమెరికా గూఢచారి సంస్థలాంటి సంస్థలనుంచి నిధులు వస్తున్నాయంటే లేదా అని ప్రధాని ఇందిరాగాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కామరాజ్ నాడార్‌ను ప్రశ్నించారు.

ఏ వైపునుంచి విదేశీ జోక్యం వున్నా అందించడానికి తాను వెనుకాడనని పాటిల్ అన్నారు. అమెరికా గూఢచారిసంస్థ భారతదేశంలో ఏ పార్టీకి నిధులు యిస్తున్నట్లు రుజువు సాక్ష్యాలులేవని పాటిల్ వాదించారు. నిజంగా అలా అమెరికా గూఢచారిసంస్థ నిధులే వస్తుంటే ఆ విషయాన్ని ధైర్యంగా బహిరంగపరచి ప్రభుత్వం గట్టి చర్యలు తీసికోవాలని కోరారు.

పార్టీకి అవసరమయిన నిధులన్ని వేలరింతలలో తాను ఎదుర్కొంటున్నయిబ్బందులను ఆయన వివరించారు.

కంపెనీ విరాళాలమీద నిషేధం విధించాలని కార్యవర్గం ఏ నిర్ణయమూ తీసుకోలేదని కార్యదర్శి శ్రీ నిజలింగప్ప విలేకరులతో అన్నారు.

కంపెనీ విరాళాల నిషేధ సమస్య

పార్టీ సమావేశంలో ప్రధాని సంజాయిషీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

కంపెనీ విరాళాలను నిషేధించే బిల్లు విషయంలో తాము పార్టీదికానీ, పార్లమెంటరీ కమిటీకానీ నిర్లక్ష్యం చేశామనే మాట యదార్థం కాదు అని ప్రధాని శ్రీమతి గాంధీ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పారు.

ఈ విషయాన్ని నేడువేడ సందర్భంలో అనేకప్రశ్నలు కాంగ్రెస్ కార్యవర్గంలో తర్కించాం. పార్టీని సంప్రదించి లేదనడం సరికాదని ఆమె అన్నారు.

రైల్వేశాఖ సప్లిమెంటరీ డిమాండ్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

1968.69 సంవత్సరం మేరకు రు.2,70 లక్షల మంజూరుకై 3 సప్లిమెంటరీ డిమాండ్లను రైల్వేశాఖ మంత్రి శ్రీ సదానందం నేడు లోక్‌సభకు సమర్పించారు.

గమనిక

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 'విశాలాంధ్ర' 15-8-68 వ తేదీ దిన పత్రికతో సహా 16 పేజీలతో వెలువడుతుంది.

ధర : 0-20 పైసలు

ఏజెంట్లు, పాఠకులు గమనించగోర్తాం.

— మేనేజరు

జూట్ మార్కెట్‌లో మాంద్యం:

లోక్‌సభలో ఆందోళన

జనపనార కొరత దృష్ట్యా విదేశాలనుంచి దిగుమతికి ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ ఆగస్టు 12

జనపనార ఉత్పత్తిచేసే రైతులకు గిట్టుబాటయిన ధర లభ్యం గావటంలేదని, అందువల్లవారు జనుం పండించటం మానివేసి ధాన్యం పండించుకుంటున్నారని తత్ఫలితమే ఈ యేడాది జూట్ మిల్లులకు కావలసినంత జనపనార ఉత్పత్తి గాకపోవటానికి కారణమని లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో అన్ని పక్షాల సభ్యులూ నేడు అన్నారు.

దేశంలో జనపనారకు ఏర్పాడిన కొరత దృష్ట్యా 3 లక్షల 55 వెల బేళ్ళు దిగుమతి చేసుకోవటానికి కేంద్రప్రభుత్వం తర్యలు తీసుకుంటున్నదని వాణిజ్య కాంతి రివ్యూటీ మంత్రి శ్రీ యమ్. యస్. కుర్షీ చెప్పారు.

ఈ ఏడాది దేశంలో జనపనార ఉత్పత్తి 65 లక్షల బేళ్ళు వుంటుందని అంచనా వేస్తున్నామని అన్నాడు.

ప్రపంచ మార్కెట్‌లో పాకిస్తాన్ పోటీని తట్టుకోటానికి ముడి జనపనార, జనపనార వడుకుల సర్వాలను భారతదేశం కలిగివుండాలన్నదానికనైనదేనని వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

రైతులకు గిట్టుబాటయిన ధర అందేట్లు చూడటానికి కనీస ధర నిర్ణయించామని, అయితే మారుమూల ప్రాంతాల రైతాంగానికి ఈ నిర్ణయంవల్ల ప్రయోజనం సమకూరటం లేదని మంత్రి అన్నాడు.

విదేశాలనుంచి జనపనార దిగుమతివల్ల ఇక్కడ ధరలు మరీతగ్గి రైతాంగం నష్టపడుతుందని పలువురు సభ్యులు అన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన జనపనార కనిష్ట ధర్యలేదు ఒకటింపటికి రు.40 బస్తా అప్పాంలో రైతుకు 30 రూపాయలు కూడా చేరక రావటంలేదని కొందరు సభ్యులు తెలిపారు.

రైతులకు, గిట్టుబాటు ధరయిచ్చి ప్రభుత్వ వాణిజ్య సంస్థ జనపనార కొంటున్నదని, యింకా మారుమూల ప్రాంతాలకు వెళ్ళి కొనే యంత్రాంగం కార్పొరేషన్‌కు లేదని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు. కలకత్తాలో వేలం 1 కి ధర రు. 50 వరకు వుందన్నారు.

నైజీరియాలో రోజుకు 400 ఆకలి చావులు

వాషింగ్టన్. ఆగస్టు 12

తీవ్రమైన అంతర్యుద్ధరంగంగా మారిన నైజీరియాలో రోజుకి రెండు వందలనుండి నాల్గువందల వరకు ఆకలి చావులు జరుగుతున్నట్లు అమెరికా అధికార వర్గాలకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

లాగోస్‌లోని తమ రాయబారకార్యాలయం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు పంపిన నివేదికం ఆధారంగానే యీదాపుల అంకెలు తయారు చేశామని వారు చెప్పారు.

అంతర్యుద్ధం జరుగుతున్న బయాఫ్రా కి మిలియన్ల అన్నార్తులు వుండగా, నైజీరియా ఫెడరల్ ప్రభుత్వం తిరిగి ఆక్రమించుకొన్న తిరుగుబాటుదార్లకి చెందిన ప్రాంతంలో 7,50,000మంది అన్నార్తులున్నట్లుఅధికారులు చెబుతున్నారు. తిరుగుబాటు జరిగిన నైజీరియా తూర్పు ప్రాంతంలో 13 మిలియన్ ప్రజలు వున్నారు.

బయాఫ్రా అన్నార్తులకై ఉదారంగా "ఆహారదాదులు" జరిపే విషయమై రెడ్‌క్రాస్ కమిటీలో సంప్రదింపులు జరపటానికి అమెరికా ప్రత్యేక ప్రతినిధి పంపిన సందర్భంలో యీ వివరాలు ప్రకటించబడినవి.

22రోజులుగా బొంబాయిలో గుత్తపత్రికలు బంద్

బొంబాయి, ఆగస్టు 13

గత 22 రోజులుగా బొంబాయిలో గుత్త పత్రికలలో జరుగుతున్న సమ్మె ఇంతలో పరిష్కారం అయ్యే సూచనలు కన్పించటం లేదు. ఫ్రీ ప్రెస్ జనరల్ గ్రూపుకు చెందిన పత్రికా ఉద్యోగుల ప్రతినిధులతో మూడు మేనేజిమెంటు ప్రతినిధులతో మూడు రాష్ట్ర కార్మికమంత్రి తర్చలు జరిపాడు. కాని వారికం ఏమయింది తెలియలేదు.

సైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూపు పత్రికలలో కూడా సమ్మె జరుగుతున్న వాటి విషయమై అవధి ఇంకా సంప్రదింపులే జరగటంలేదు.

తమ కోర్కెలను మేనేజిమెంట్లు నమ్మించేవరకు సమ్మె కొనసాగించి తీరుతామని సమ్మెకు నాయకత్వం వహిస్తున్న యూనియన్ల సమిష్టి కార్యాచరణ కమిటీ నేడు ప్రకటించింది.

ఈ మూడు గుత్త సంస్థల్లోని ఉద్యోగులు విజయం సాధించటానికి దృఢసంకల్పులై వున్నారని కార్యాచరణ కమిటీ వృత్తం చేసింది.

తమ మొండి వైఖరిని విడనాడకుండా తాము సంప్రతింపులకు సిద్ధంగా వున్నామని మేనేజిమెంటు చెప్పటంలో అర్థంలేదని అన్నది. నచివాలయంవద్ద రేపు పత్రికా ఉద్యోగుల ప్రదర్శన జరపాలని నిర్ణయించింది. కొలది రోజుల్లో పత్రికావిలేకరులు ఉద్యోగుల కోర్కెలను ఆమోదింపజేయకపోతే బొంబాయి బంద్‌కు పూనుకోవాలని కార్యాచరణ సమితి నిర్ణయించింది. బంద్ నిన్నాహాలు అన్నదే నగరంలో ప్రారంభమయినాయి.

పూనాలో ఉద్యోగుల తొలగింపు

పూనానుంచి వెలువడే 'తరుణ భారత్' అనే పత్రికలో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రాతిపదికపై ఏప్రిల్‌లో జరిగిన సమ్మెలో పాల్గొన్నారనే కసితో, అయిదుగురు ఉద్యోగుల్ని, ముగ్గురు ప్రాతిపదికపై మేనేజిమెంటు పనులనుండి తొలగించింది.

పనివారి పట్ల మేనేజిమెంటు అవలంబించిన వైఖరిని ఖండిస్తూ అఖిలభారత ప్రాతిపదిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. వాల్వేకర్ ప్రకటన చేశారు. తొలగించినవారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని ఆయన కోరారు.

కాలికట్‌లో ప్రదర్శన

గుత్త పత్రికలలో సమ్మె చేస్తున్న ఉద్యోగుల పట్ల సానుభూతిగా కాలికట్‌లో నేడు ప్రాతిపదిక పత్రికా ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

అమెరికాలో ఈ మధ్య వంతపించిన బోటు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించారు.

వార్సా విన్యాసాల సమాప్తి

మాస్కో, ఆగస్టు 12

తూర్పు యూరప్‌లో వార్సా సైనిక విన్యాసాల సమాప్తమైనట్లు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు ప్రకటించింది. సామ్రాజ్యవాదులు తూర్పు యూరప్‌లో కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తూనే వున్నారు. వార్సా ఒప్పందం సభ్యరాష్ట్రాల సరిహద్దుల రక్షణకు గట్టి హామీ అని ప్రావ్దా వివరించింది.

పంటి పొలాల విధ్వంసం

జోర్డాన్‌లో ఇజ్రాయిల్ చర్యలు

బీరూత్, ఆగస్టు 13

జోర్డాన్‌లోని వ్యవసాయ ప్రాంతాలమీద పంట పొలాలమీద యిజ్రాయిలీయ తమదాడులను కేంద్రీకరిస్తున్నారు అని జోర్డాన్ ప్రతినిధి విన్న తిరిగి ప్రారంభమైన భద్రతాసమితి సమావేశంలో చెప్పాడు.

పొలాలమీదా, పౌర కేంద్రాలమీదా ఎగబడుతూ వారు దాడులు జరుపుతున్నారు.

కార్మిక శిబిరాల మీద, వ్యవసాయ క్షేత్రాలమీద, పంటలకు రవాణా చేస్తున్న లారీల మీదా, పెరిపోస్ తీగెలను బాగు చేస్తున్న వారిమీద ఇజ్రాయిల్ దాడిచేయటం నిత్యకృత్యంగా సాగుతూ వుంది. క్షత గాత్రులను అనుపత్రులకు చేరవేసే సిబ్బందిమీదా, వారి వాహనాలమీదా మందుగుండు వేస్తున్నారు. జోర్డాన్ భూభాగంలో గెల్లా క్షణక్షణం నేర్పాటు చేశారనే ఇజ్రాయిల్ వాదన కేవలం బూటకం అని చెప్పి, భద్రతాసమితి ఇజ్రాయిల్‌పై తన దాడి గట్టి తర్యలు తీసుకోవాలని అరబు కోరాయి.

నాజర్‌కు స్వస్థత

టాన్ వెళ్లడి

మాస్కో, ఆగస్టు 13

రెండు వారాలుగా సోవియట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ బాగా కుదుటపడ్డారు అని టాస్ వేరు ప్రకటించింది.

మంత్రితో జనసంఘ్ సభ్యుల ఘర్షణ

లోక్‌సభలో

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఢిల్లీ పరిపాలనా వ్యవస్థను వ్యతిరేకంగా కేంద్రం ఖర్చు జరుపుతున్నదని జనసంఘ్ సభ్యులొకరు అనగా నేడు లోక్‌సభలో, వారికి హోం శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లాకు మధ్య కొద్దిసేపు వాగ్యుద్ధం జరిగింది.

"మీ బ్రతుకులో కన్నీళ్ళు ప్రవేశించింది. దానిని సమర్థించుకోవాలి" అని శ్రీ శుక్లా అనడంతో జనసంఘ్ సభ్యులు ఒక్కసారి పెద్దగా అసమ్మతి తెలుపుతూ కేకలు పెట్టారు.

న్యూఢిల్లీ- మున్సిపల్ కమిటీకి ఒక ఫైనాన్స్ మెంబర్‌ను నామినేట్ చేసే విషయంపై కేంద్ర ప్రభుత్వానికీ, ఢిల్లీ పరిపాలనాసంస్థకు మధ్య ఏర్పడిన వివాదం గురించి ఇందిపెందెంటు సభ్యులొకరు సావధాన తీర్మానం ప్రతిపాదించిన సందర్భంలో యీ ఘర్షణ జరిగింది.

ఢిల్లీ మేయర్ మంత్రితో సంప్రదించనకుండానే ఢిల్లీ పరిపాలనాసంస్థ ఒకసభ్యుణ్ణి మున్సిపల్‌కమిటీకి నామినేట్ చేసింది. తీరా ఆ సభ్యుడు పదవీస్వీకారం చేయకుండగా హోంమంత్రిత్వశాఖ అడ్డుతగిలింది అని శ్రీ వాజ్‌పాయ్ అన్నాడు.

దేశ ప్రయోజనాల దృష్ట్యానే అలా చేయవలసి వచ్చింది అన్న శ్రీ శుక్లా వాదనను తిరస్కరిస్తూ, జనసంఘ్ సభ్యుడు మంత్రి "కాంగ్రెసుపార్టీ గులాము" అన్నాడు.

కాను ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నానే, జనసంఘంవారు తమకు పట్టిన పట్టిన వదుల్చుకోవాలని మంత్రి అన్నారు.

కలకత్తా హైకోర్టుకు న్యాయవాదుల గైర్‌హాజర్

కలకత్తా, ఆగస్టు 12

కలకత్తా హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు హైకోర్టుకు రాకుండా బహిష్కరించారు. కలకత్తా హైకోర్టులను నేడు బహిష్కరించాలని ఈ మధ్య సమావేశమైన బార్ అసోసియేషన్ అసాధారణ సమావేశం నిర్ణయించింది.

ఈరోజు కోర్టులకు కేవలం ఇద్దరు మాత్రమే హాజరయ్యారు. ఒక్క లాయరు కూడ కోర్టులకు హాజరవ్వలేదు. కొంతమంది బార్ లైబ్రరీ ఉద్యోగులు, అడ్వొకేట్‌జనరల్ కూడ బహిష్కరణోద్యమంలో పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

కోర్టులకు హాజరయిన ఒక సీనియర్ లాయర్, కొంతసేపటి తరువాత, బయట వున్న ఇతర సభ్యుల అభ్యంతరాలు బయటకు వచ్చివేశాయి.

నేపాల్ ద్వారా అక్రమ దిగుమతులు

లోక్‌సభలో మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

నేపాల్‌గుండా విదేశాలనుంచి అక్రమంగా దిగుమతులు అవుతూ మనదేశంలోకి ప్రవేశిస్తున్నవని వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ మధులిమాయే అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పరోక్షంగా అంగీకరించాడు. అయితే యీ విషయంలో మనం ఏకపక్షంగా ఏవైనా తర్యలు తీసుకోవడం విజ్ఞతకాదు. భారత నేపాల్ వర్తక ఒప్పందానికి సంబంధించిన చిక్కుల గురించి మన ప్రభుత్వం వారితో సంప్రదిస్తూనే వుంటుంది అని ఆయన అన్నాడు.

వాణిజ్య, అర్థికమంత్రిత్వశాఖల క్రియా శూన్యతకారణంగా మనదేశానికి రోజుకు 3 లక్షల విదేశీద్రవ్యనష్టం అవుతున్నది అని శ్రీ లిమాయే అన్నాడు.

విదేశాలనుంచి నేపాల్‌కు బాట్‌దిగుమతి అవుతున్నది. దానికి అమ్మి వారువిలాన వస్తువులాగా భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశపెడ్తున్నారు అని అనుమానిస్తాడు.

రెండు నెలల్లో రు. 10 లక్షల ఆహార నిల్వలు పట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 13

దొంగనిల్వలదారులు, బ్లాక్ మార్కెట్ చేస్తున్న నిల్వలనుగాని, యితర రాష్ట్రాలకు దొంగ రవాణా చేస్తున్నవిగాని మొత్తం 10 లక్షల రూపాయల విలువచేసే ఆహార ధాన్యాలను గాని గత రెండు మాసాలలో పట్టుకున్నామని విమానాశ్రయ సూపరింటెండెంట్ శ్రీజి. గున్నాదరావు నేడిక్కడ చెప్పాడు.

259 మంది వ్యక్తుల్ని ఈ కేసుల్లో అరెస్టు చేయటంతోపాటు దొంగరవాణాకు ఉపయోగించిన లారీలు, ఒంటెలు, ఇంధనం, ఎద్దులు, సైకిళ్ళను కూడా స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

సివిల్ సప్లయిశాఖకు సహాయకారిగా గత మేనెలలో ఈ శాఖ ఏర్పాటు చేయబడింది.

సమ్మెకు ఆర్. యం. యస్. ఉద్యోగుల నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 12

విజయవాడ ఆర్. యం. యస్. "బి" డివిజన్ పరిధిలోని ఆఫీసులోని మెయిల్ గార్డు, నాన్గవతరగతి ఇ. డి. ఉద్యోగుల సమావేశం శ్రీ యన్. కుటుంబరావు అధ్యక్షతన 9 న జేరిగింది.

రాష్ట్రఆర్.యం.యస్, ఉద్యోగుల సంఘ అర్థనైతిక కార్యదర్శి శ్రీ ఎ. వెంకటరావు, పట్టణ తంతి పాల ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి, రాష్ట్ర ఆర్. యం. యస్. నాన్గవతరగతి ఉద్యోగుల సహాయ కార్యదర్శి శ్రీ అంజూస్ పెప్టెంబరు 19 న జరుగబోవు నిరసన సమ్మె ప్రాముఖ్యతను గూర్చి వివరించి ఈ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబరు 19 న సమ్మెను జరపనున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపబడినది.

కార్యదర్శి శ్రీ హాసన్ రషీద్ వందన సమర్పణతో సభ ముగిసింది.

కొండల్ని తొలిచే ఎలక్ట్రానిక్ కిరణం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఎలక్ట్రానిక్ కిరణాల సాయంతో కొండల్ని వైతం తొలిచి, సొరంగాలు నిర్మించటం సాధ్యమని అమెరికా శాస్త్రవేత్తలు ఇటీవల ప్రయోగాత్మకంగా రుజువుచేశారు.

ఎలక్ట్రానిక్ కిరణంద్వారా 1.5 మిల్లీమీటర్ల వ్యాసంగల సొరంగాన్ని కొన్ని మీటర్ల పొడవున వీరు త్రవ్వగల్గారు. ఎలక్ట్రానిక్ కిరణాన్ని రాతి పైకి ప్రసరం చేయటంతోటే మైనంలాగా కరిగి పరిధంగా పొడుచుకుపోతుంది అలా ఎలక్ట్రానిక్ కిరణం రాతిలోకి పొడుచుకు పోతుంది.

ఎలక్ట్రానిక్ కిరణాన్ని ప్రసారంచేసే పరికరం తెల్లగానిలిన సూదిలాగా వుంటుంది. ఈ పరికరంతో సొరంగాలు త్రవ్వవచ్చు. కడ్డీలకు బెజ్జాలు వేయవచ్చు. పీటిలోపైతం ఈ కిరణంతో సొరంగాలు త్రవ్వుకోవచ్చు.

బీహార్ ఉద్యోగుల సమ్మె కాలానికి సెలవు ప్రకటన

పాట్నా, ఆగస్టు 13

ఈ మధ్య బీహార్ ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేసిన కాలాన్ని అసాధారణ సెలవు దినాలుగా పరిగణించేందుకు బీహార్ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఇందుకు బదులుగా ఉద్యోగులు తాము పనిచేయవలసిన రోజులను తగ్గించవేస్తారు ఈ విధంగా వేతనం పొందని పని ఉద్యోగం సర్వీసులు బ్రేక్ కాకుండా వుంటాయి.

పెట్రోలియంనుండి ప్రొటీన్ లభ్యత

న్యూఢిల్లీ, ఆగస్టు 13

డెహ్రాడూన్‌లోని పెట్రోలియం పరిశోధనా సంస్థలో, పెట్రోలియం నుంచి ప్రయోగాత్మకంగా ప్రొటీన్లను ఉత్పత్తిచేయు నారంభించారు.

జోర్డాన్(అమ్మాన్)లోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రంలో కూడా ఆహార విలువగల ప్రొటీన్‌లను పెట్రోలియం హైడ్రో కార్బన్లనుండి తయారు చేస్తున్నారు.

సంస్కృతభాష అభివృద్ధికి కొత్తసంస్థ

పార్లమెంటు సభ్యులతో

న్యూఢిల్లీ, ఆగస్టు 13

సంస్కృత భాషాభివృద్ధికి ప్రోత్సాహం కల్పించేందుకు పార్లమెంటు సభ్యులతో కొత్తకమిటీ ఇక్కడ ఏర్పాటు అయింది.

ఈ కమిటీకి "సంసదీయ సంస్కృత పరిషత్" అని నామకరణం చేశారు. దీని కేంద్ర స్థానంగా ఢిల్లీ వుంటుంది. యీ సంస్థలో ప్రస్తుత, మాజీ పార్లమెంటు సభ్యులంతా సభ్యులుగా చేరవచ్చు.

ఈ పరిషత్తు తొలి సమావేశం గతవారం జరిగింది. సంస్కృత పండితుడు, అయిన కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ దీనికి అధ్యక్షులుగా ఎన్నికైనారు. దీనికి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. కె. భట్టాచార్య, కార్యదర్శులుగా శ్రీ రఘువీరసింగ్‌శాస్త్రి' కోశాధికారిగా శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎన్నికైనారు. కొంతకాలం తరువాత ఈ సంస్థ శాఖలను అన్ని రాష్ట్రాల రాజధానులలో తెరుస్తుంది.

ఉచిత భోజన సౌకర్యాలతో గిరిజన పాఠశాలలు

ఇమ్ఫాల్, ఆగస్టు 13

అస్సాంజిల్లాలోని పాల్వాండర్‌నూ, విశాఖపట్నంలోని బాటిపూట్‌లోనూ గిరిజన సంక్షేమ శాఖద్వారా కేంద్ర ఆర్థిక సహాయం పొందుతూ నడుపబడుతూన్న పాఠశాలలు త్వరలో అమలుకు వస్తాయని గత శుక్రవారం ఇక్కడ రాష్ట్ర సిటీబాడుదం. గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ పీలింగ్‌ద్రారెడ్డి అన్నాడు.

ప్రతివారాంతం ప్రారంభంలో నూరు మంది విద్యార్థులతో ప్రారంభిస్తాడు. కాలక్రమేణా వీరి సంఖ్య 600 కు హెచ్చింపబడుతుంది.

ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కలిగి ప్రోత్సాహాలు కల్పించబడుతాయి.

ఇంకా ఈ శాఖ 100 గిరిజన కుటుంబాలతో రెండు కాలనీలను ఏర్పాటు చేసే విషయాన్ని ఆలోచిస్తున్నది. ప్రతి కుటుంబానికి రెండెకరాల తరి, ఆరు ఆరు ఎకరాలమేర భూమి ఇవ్వబడుతుంది.

ఆరోగ్య పథకాలు అమలుకు ఆర్థిక చిక్కులు

రాష్ట్రమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 13

ఇబ్బందిగా నున్న ప్రభుత్వ ఆర్థిక స్థితి కారణంగా రాష్ట్రంలోని అనేక వైద్య, ఆరోగ్య పథకాలు అమలుజరపడం సాధ్యం కావటంలేదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ అబ్రహాంఅలీ అన్నారీ విన్న రాత్రి యిచ్చిన ప్రకటించారు.

ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో వైద్య మంత్రిత్వశాఖ తనకు లభించిన నందర్భం గామహబూబ్‌నగర్‌కు పంపించిన వారు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ తన కాయకష్టాలా పిల్లలన్ని ఎక్కువ పథకాలు చేపట్టటానికి ప్రయత్నించ గలనని శ్రీ అన్నారీ చెప్పాడు.

కానసమంతరి కాంగ్రెస్ పార్టీ పీ సి సి శ్రీ కె. రామచంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో అనావృష్టివల్ల పుట్టుకొచ్చిన తీవ్ర కాటక పరిస్థితుల దృష్ట్యా వెంట్ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి కృషి చేయాలని కోరాడు.

వరదలకు గురయిన గుజరాత్ ప్రజలకు తమవంతుగా సాయం తెలియజేస్తూ. అధ్యక్షుడు శ్రీ జకీర్‌హుస్సేన్ ఒకవందేళ్ళాన్ని పంపాడు.

5 లక్షల అరబ్బుల గెంటివేత:

ఆక్రమిత ప్రాంతాలలో ఇజ్రాయిల్ దురాగతం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

తాను ఆక్రమించిన భూభాగాలనుండి ఇజ్రాయిల్ సుమారు 5 లక్షలమంది అరబ్బులను గెంటివేసింది అని ఐ. రా. స. భద్రతా సమితిలోని సిరియా ప్రతినిధి తెలియజేసినట్టు పి. పి. సి రేడియో నేడు ప్రసారం చేసింది.

ఆక్రమిత అరబ్ భూభాగాలను తమ దేశంలో కలిపివేసుకోవాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తున్నది అని అరబు జాతీయ ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు రాసిన ఒక లేఖలో తెలియజేశాడు

హైద్రాబాదులో స్వాతంత్ర్య దినోత్సవం

ఇస్కాన్ ఆధ్వర్యాన

హైదరాబాదు, ఆగస్టు 13

హైదరాబాదులోని భారత సోషియట్ సాంస్కృతిక సంఘం స్వాతంత్ర్య దినోత్సవాన్ని సుల్తాన్‌బజార్‌లోని భారత మెడికల్ అసోసియేషన్ హాలులో ఈ నెల 15 న సాయంత్రం 5 గంటలకు జరుపుకుంటుంది.

వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వి. కె నాయక్ అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, సోషియట్ సింథటిక్ డ్రగ్ నివారణ జి. వి. మోహనరావు, మనోహర్‌రావ్ సక్సెనా సభలో ఉపన్యసిస్తారు.

5 బిల్లులకు గవర్నర్ ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 12

గత శాసనసభ సమావేశంలో ఆమోదించబడిన 5 బిల్లులను రాష్ట్ర గవర్నర్ తన ఆమోదముద్రను వేశాడు.

రాష్ట్ర గవర్నరు ఆమోదం పొందిన 5 చట్టాలు: ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ (సవరణ) చట్టం. రాష్ట్ర ఎంట్రిస్టిటి డ్యూటీ (సవరణ) చట్టం, ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణ సవరణల చట్టం, ఆంధ్రప్రదేశ్ పైరసీ నివారణ చట్టం.

రాజస్థాన్‌కు 65 కోట్లు వరదనష్టం

జైపూర్, ఆగస్టు 12

అధిక వర్షపాతంవల్ల వరదలకు గురైన కరవుపీడిత, వంతెనలు పాడైన నష్టం 521.70 లక్షల రూపాయలవరకు వుంటుందని అంచనా వేయబడినట్లు ఇరిగేషన్ మంత్రి శ్రీ రామప్రసాద్ లాంబా వెల్లడించారు.

వరదలకు గురైన విస్తీర్ణం, తిరిగి పనిచేసే ప్రాంతాలను తిరిగి పనిచేసే సందర్భంలో మంత్రి యీ అంచనాలను యు. ఎన్. ఐ. విలేకరికి తెలియజేశాడు.

శ్రీకాకుళంలో కరువు నివారణ కార్యక్రమాలు

జిల్లాఅధికారికి స్వతంత్రపాక్షి మెమొరాండం

శ్రీకాకుళం, ఆగస్టు 13

శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డ కారణ సమస్యలను వివరిస్తూ వెంటనే కరువు నివారణ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా స్వతంత్ర పార్టీ పక్షాన, జిల్లా కలెక్టరు దా బాధ్యతలను తాత్కాలికంగా నిర్వహిస్తున్న రెవిన్యూ అసిస్టెంటుకు మెమొరాండం సమర్పించింది.

రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, నాయకత్వాన వెళ్లిన యీ ప్రతినిధి వర్గంలో శాసనసభ్యులు శ్రీయుతులు నిమ్మకాయలపాలెం, చొదరిసత్యనారాయణ, తంగిరిపల్లి సూర్యనారాయణ, జమ్మనతోటి కె. కృష్ణమూర్తి, జిల్లా స్వతంత్రపార్టీ నాయకులు శ్రీయుతులు పైడిపాలెం బాబూరావు తదితరులు వున్నారు. జిల్లాలోని 19 శాసనసభ నియోజక వర్గాలనుండి వచ్చిన 200 మంది పార్టీ నాయకులు వీరే మెమొరాండాన్ని యిచ్చారు.

చాలా దిగోడుగా తెలపాలని. నాల్గవ పేజీ లభించేటట్లు చూడాలని. ఒరిస్సానుండి దొంగ సారా అక్రమరవాణాని నిరోధించాలని తమ మెమొరాండంలో కోరారు.

జిల్లాయంతటినీంగ్ అధికారులను కూడా ప్రతినిధివర్గం కలుసుకొన్నది.

వ్యభిచార గృహయజమానికి కఠిన శిక్ష

నాగపూర్, ఆగస్టు 13

ఢిల్లీలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న నాగాబాయి అనే టి బెట్ దాతీయురాలికి అనీతి ప్రయోజనాలకు వినియోగించడానికి ఒక బాలికను అప్పగించిన నేరంపై ఆమె సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 500 రూపాయల జరిమానా నాగపూర్ సెషన్సుజడ్జి శ్రీ రానడే విధించాడు.

బాలిక అపహరణలో రెండవ నేరం బాయిగైక్వడ్ అనే మరో స్త్రీకి 5 సంవత్సరాల కారాగారవాసం, 300 రూపాయల జరిమానా విధించబడింది.

న్యూఢిల్లీకి వెళుతున్న బాలికను నేరం బాయి మత్తు కలిగించే తమలపాకులు యిచ్చి ఎత్తుకొనివెళ్ళినట్లు ప్రాసిక్యూషన్ వాదన.

తల్లిదండ్రుల అనుమతి లేకుండా బాలికను ఢిల్లీలోని నాగాబాయికి విక్రయించినట్లు, యీ విషయం బయటపడ్డాక తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు రిపోర్టు చేశారు.

చైనాలో పలుచోట్ల సంకుల సమరం

బి. బి. సి రేడియో కథనం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

మావో అనుకూల, ప్రత్యర్థి వర్గాల మధ్య చైనా అంతటా వరుచోట్ల తీవ్రఘర్షణలు కొనసాగుతున్నట్లు తెలియవస్తున్నదని బి. బి. సి. రేడియో(లండన్) నేడు ప్రసారం చేసింది.

ఉత్తరవియత్నాం సరిహద్దులోని ఒక్క ప్రధాన రైల్వేకేంద్రంలో "విప్లవప్రతిఘాతకుడు" విద్యాసంబంధకార్యక్రమాలకొనసాగిస్తున్నారని పి బి సి ఉటంకించింది.

క్వాంగ్ సొయాన్ప్రింలో బూచేశగరంలో జరిగినఘర్షణల్లో వందమందికాకా మృతిచెందినట్లు, వెయ్యి భవనాలు ధ్వంసమైనట్లు కాంటన్‌లో ఒక రెడ్‌గార్డు పత్రిక ప్రకటించింది.

మే మాసంలో అనేక వేలమంది గ్రామీణ రైతాంగంకాంటన్‌లోని రెడ్‌గార్డు కేంద్రంపై దాడిచేశారు. ఈదాడి పరిణామం రెడ్‌గార్డులు తమ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీచేసి వెళ్ళిపోవలసివచ్చింది. రైతులు, రెడ్‌గార్డులపైనా ఎదురుదాడి చేస్తున్నారని ప్రసారయంత్రాన్ని స్వాధీన పరచుకున్నారు. అని కాంటన్ నుండి వెలువడే పైనిక పత్రిక ప్రకటించింది.

రివోలీగరంలో ఒక మాసం రోజుల్లో జరుపబడిన పోరాటంలో పత్రికా విలేకరులు, వైద్యశాలలు ధ్వంసం అయినట్లు తెలుస్తున్నది. ఒక విద్యుత్కేంద్రం, అనేక పిన్న కార్యాలయాలు పేల్చి వేయబడినవి అని పత్రిక రాసింది.

ఫ్రదేశాలోని పశ్చిమప్రాంతంలో మావోఅనుకూలురూ ప్రత్యర్థులూ మధ్య తిరిగి ఈ ఉధృతమైన సంఘర్షణలు జరుగుతున్నట్లు, చైనా భూభాగం నుండి వినవస్తున్న వివిధ రేడియో కేంద్రాల ప్రసారాల ద్వారా తెలియవస్తున్నది.

కియాంగ్సూ ఈ కాన్య ప్రాంతంలో ఎన్‌చింగ్ అనేచోట మావో ప్రత్యర్థులు ఒక గట్టి స్థావరాన్ని ఏర్పరచుకున్నారు: వారు దానికి 'మావో ఎనాన్' అని నామకరణం చేశారు. అని కియాంగ్సు రేడియో ప్రసారం చేసింది.

కడప జిల్లాలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 12

కడపజిల్లా, పీలేరుపాడు గ్రామంలో వందలందిన అగ్నిప్రమాదంలో చిక్కుకుని 80 వందల్నాల వృద్ధస్త్రీ మరణించింది.

అగ్నిప్రమాదంలో దాదాపు 14 గుడిసెలు పూర్తి తగలబడిపోయాయి.

నర్సాపురం-భీమవరం మధ్య రైల్-బస్సు

హైదరాబాద్, ఆగస్టు 12

నర్సాపురం, భీమవరం మధ్య ఒక జత ప్రత్యేక రైల్ కార్ సర్వీసులను ప్రవేశపెట్టడానికి దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది.

సంభాషణలు

కార్లావేరి (జెకోస్లావేకియా), ఆగస్టు 12

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గంతో జెక్ పార్టీ నాయకులు యీరోజు మధ్యాహ్నం యిక్కడి జనోరిగా హోటల్ భవనంలో రాజకీయ సమాలోచనలు ప్రారంభించారు.

తూర్పు జర్మనీ ప్రతినిధి వర్గానికి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి వాల్టర్ ఉల్బ్రిక్ట్ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన వెంట వారి ప్రధాన విధిస్టూడ్, పార్టీ కార్యదర్శులు ఎరిక్ హోనెకర్, గుంటర్ మిట్టాగ్, హెర్మన్ ఆగిర్, ఫ్రాగ్‌లోని తూర్పు జర్మనీ రాయబారి పీటర్ ఫ్లోరిన్ వున్నారు. వీరంతా కూడా వారి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులే.

ప్రధానకార్యదర్శి అలెగ్జాండర్ డూబ్‌చెక్ నాయకత్వం వహిస్తున్

విశాలాంధ్ర

1968, ఆగస్టు 14 బుధవారం

కన్నీటిగాథలు

"చెరువుకు నీరురాదు, భృతినేయుటకున్ పనిలేదు, శిస్తులా తరుగుటలేదు ....."

కంభం తాలూకా క్షామబాధితులు, రెవిన్యూమంత్రికి సమర్పించిన వినతిపత్రంలోని కన్నీటిగాథ ఇది.

ఇట్టి ప్రాంతాలలో ఉపప్రధాని మురార్జీ 100 మైళ్ళు హుటాహుటిని కారులో పయనించారు. దారి కిరువైపుల్ల ఐక్కచిక్కి కళ్ళు పీక్కుపోయి, నోటమాటరాక, విషణ్ణవదనాలతో నిలబడిన క్షామబాధితులను, ఆపక్కనే త్రాగటానికి నీరు, తినటానికి గడ్డిలేక నిలబడిన మూగజీవాలను చూశారు.

చూసి ఏమన్నారు?

"అదనపు నిధులు సహాయం చేయాలన్న అభ్యర్థనను నేను సానుభూతితో పరిశీలిస్తాను" ఇది మొదటి మాట.

ఆ పిమ్మట ఉరవకొండ, కళ్యాణదుర్గం అనంతపురం, తిరిగి హైదరాబాద్ చేరేసరికి శ్రీ మురార్జీ నోటినుండి, వెలువడిన మాటలు వరుసగా యిలా ఉన్నాయి.

"రాయలసీమ శాశ్వత క్షామ నివారణ కొక ప్రత్యేక పథకాన్ని 4 వ ప్రణాళికలో చేరుస్తాము"

"ప్రణాళికేతర విధులనుండి మీరు సహాయాన్ని కోరడమంటే అసాధ్యమైనదాన్ని నన్ను చేయమంటున్నా రన్నమాట"

"క్షామానికి గురౌతున్న ప్రాంతం రాయలసీమ ఒక్కటేకాదు"

"కేంద్రం యిస్తానన్న నిధులను పంచుకోమని ముఖ్యమంత్రులందరితోనూ చెప్పాను, వారు ఒక అభిప్రాయానికి రావడం అసాధ్యమని నా నమ్మకం."

ఢిల్లీ తిరుగు ప్రయాణానికై హైదరాబాదులో విమానమెక్కుతూ మురార్జీ అన్న మాటలివి:

"మేము చేయగలిగేది, అవసరాలకు సరిపోదు. ప్రజలే పరిస్థితిని ఎదుర్కోవాలి."

పర్యటన ప్రారంభంలో వ్యక్తమైన సానుభూతికాస్తా హైదరాబాద్ తిరిగిరాగానే హుళక్కి ఐంది. "మేము ఇచ్చేది ఏదో ఇచ్చాం. మీరూమీరూ తన్నుకు చావండి" అనే పేచీకోరు ధోరణితో ముగిసింది.

ఈ మాటలు చెప్పటానికేనా ఉప ప్రధాని ఇంత పనిగట్టుకొని పర్యటన చేసింది.

"ఒక్క రాయలసీమలోనే కాదు. ఇతరచోట్ల కూడా కరువు ఉంది. ఏంచేయగలం" అని మెట్ట వేదాంతం చెప్పటమేనా మురార్జీ పని.

రాయలసీమ క్షామపరిస్థితి ఆడపాదడపా నివారణ కార్యక్రమాలతో పరిష్కార మయ్యేదికాదు. సమగ్రమైన పథకం అవసరం డబ్బుసుపట్టి పథకాలు రచించే పద్ధతిపాగితే, కరువు సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు. అసలు ఏ సమస్య పరిష్కారం కాదు.

సమస్య స్వరూపాన్ని తీవ్రతనుబట్టి, పరిష్కారమార్గాలు ఆలోచించాలి. ఆపిమ్మట డబ్బు సంగతి ఆలోచించాలి. దేశంలో ధనికవర్గాలవద్ద మూలుగుతున్న ధనరాసులను కుబేరుల సంచులను బైటికి లాగి పథకాలు అమలుజరపాలి.

రెండేండ్ల క్రితం దక్షిణాది ముఖ్యమంత్రులు తిరుపతిలో సమావేశమై క్షామనివారణకు 4 లేక 500 కోట్లు అవసరమౌతుందని అన్నారు. తీరా డబ్బేది అనే ప్రశ్నవచ్చేటప్పటికి ఒకరిమొగంఒకరు చూసుకొని గుసగుసలాడి జంగాలవలె చల్లగా జారుకున్నారు. ఇప్పుడు మురార్జీ అంటాడు, "శక్తిలేనిదే అసలు పథకాలు వేయటం ఎందుకు ఉన్నదానితో సరిపెట్టుకుందాం" అని.

ఉన్నవాడైతే ఉన్నదాంతో సరిపెట్టుకుంటాడు. తినటానికి తిండి, పశువులకు మేత త్రాగటానికి నీరులేని రాయలసీమ క్షామ బాధితులు దేనితో సరిపుచ్చుకుంటారు.

బానలో కూడు కదలకూడదు. పిల్లవాడు మాత్రం ఆరోగ్యంగా ఉండాలి. అంటే జరిగేదికాదు.

నిధులులేవు అనే మాటకు ఒకే ఒక సమాధానం.

రాజ భరణాలు రద్దుచేస్తే నిధులు రావా? ధనికవర్గాల పన్నుల ఎగవేతను విరోధిస్తే నిధులు రావా? గుప్తధనాన్ని అదుపులో పెడితే నిధులు రావా? ప్రభుత్వ పరిశ్రమలలోని అసమర్థతను, దుబారాను నిర్మూలిస్తే నిధులు రావా? విదేశీ కంపెనీ డైరెక్టర్లకు చెలించే ముడుపులు ఆపితే నిధులు రావా? అమెరికన్లకు చెల్లించిన రుణాలపై వడ్డీలకు మారుబేరియం పొందితే నిధులు మిగులవా?

మిగులుతాయి? కాని ఆ పని చేసే దెవరు?

ఈవిషవలయాన్ని ఛేదించనిదే ఏఒక్క ప్రజోపయోగ కృషికి నిధులు రావు.

కాగా క్షామ నివారణ కృషి మిగతా అన్నిటికంటే ప్రథమ ప్రాధాన్యమివ్వవలసిన విషయం. ఇది చావుబతుకుల సమస్య కనీస మానవతా దృష్టి ఉన్న ప్రతివ్యక్తి హృదయాన్ని కదిలించే సమస్య.

విజ్ఞప్తులు, వినతి పత్రాలద్వారా క్షామనివారణ జరగటం అసంభవం. రాయలసీమ ప్రజానీకం, యావదాంధ్ర ప్రజానీకం అన్ని పార్టీలవారు, క్షామ నివారణ శాశ్వత పథకాల అమలుకై తీవ్రకృషి చేయాలి. కేంద్రంతో పోరాడాలి, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు ప్రత్యేక శ్రద్ధవహించేటట్లు కృషి చేయాలి.

అంతకు మినహా మరో మార్గంలేదని మురార్జీ పర్యటన రుజువు చేసింది.

శ్రీనివాస ఆయిల్ మిల్లు యజమానిపై కేసు విచారణ

నెల్లూరు, ఆగస్టు 13

నెల్లూరు నవాబు పేటలోని శ్రీనివాస ఆయిల్ మిల్లులోని డ్రైయర్ శ్రీ వి. హనుమంతరావును, మేస్త్రీ శ్రీ చిట్టంశెట్టి రంగనాయకులును, కాటా మేస్త్రీ శ్రీ వేలూరు లక్ష్మయ్యను ఆ మిల్లు యజమాని శ్రీ కె.వి. నారాయణరెడ్డి రిపోర్ట్ చేశారు. కాని, ఆ కార్మికులకు తమ సర్వీసులకు యివ్వవలసిన రిటైర్మెంట్ కాంపెన్సేషన్ ఇవ్వనందువల్ల నెలూరు జిల్లా ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య వేతనాల బకాయిదా దక్షిణంకింద జీతాల కోసం కేసు దాఖలు చేశారు. ఆ తర్వాత ఆ ముగ్గురిలో వి. హనుమంతరావు అను వ్యక్తి యజమానులతో షరతులు తన కేసు పునఃసంధానించుకొన్నాడు. మిగిలిన యిద్దరి వివాదాన్ని జీతాల బకాయిదా కోర్టులో రీజియనల్ అసిస్టెంట్ లేబరు కమిషనర్ ఎదుట శ్రీ పి. రామకోటయ్య నడిపారు. అసిస్టెంట్ లేబర్ కమిషనరు యీ కేసులో జూలై 26 న తమ తీర్పు చెప్పారు. శ్రీ చిట్టంశెట్టి రంగనాయకులకు రూ. 260, శ్రీ వేలూరు లక్ష్మయ్యకు రూ. 182/ యిద్దరికీకలిపి నష్ట పరిహారంక్రింద రూ 50/ చెల్లించాలని తీర్పు యిచ్చారు. యజమానిపై యిది విషయంమీద ఇంకొక కేసుకూడ జరుగుతున్నది.

ఆలమూరురహదారి అస్తవ్యస్త పరిస్థితి

ఆలమూరు ఆగస్టు 13

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ఆలమూరు గౌతమీ వంతెనకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంచేసి నుమారు సంవత్సరం పైబడింది. ఆలమూరు నుండి గౌతమీ వంతెన వరకుగల ప్రధానరహదారి అంతయు గోతులతో అస్తవ్యస్తమై వున్నది. బస్సులను, లారీలను, అతికష్టంమీద నడుపుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు బాగా వున్నాయి.

కావున ప్రభుత్వంవారు వెంటనే తగిన చర్య తీసుకొని తూరహదారిని బాగుచేయించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

రామచంద్రపురం తాలూకాలో బియ్యం కొరత

ఆలమూరు, ఆగస్టు 13

తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా ప్రజలు బియ్యం దొరకక కడగండ్లు పడుతున్నారు. మిల్లుదారు మూసివేసినకారణంగానూ, ప్రభుత్వం కొత్త డిపోలద్వారా బియ్యం అమ్మించని కారణంగానూ, బ్లాక్ మార్కెట్‌లో యిప్పటికీ కుంతం రు 5 ల వరకు అమ్ముతున్నారు. అందుచేత ప్రభుత్వం వెంటనే తాలూకాలోని ప్రతి గ్రామంలో కొత్తడిపోను తెరిపించి, చౌకగా బియ్యాన్ని సప్లయి చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఒంగోలు తాలూకాలో కరువు పరిస్థితులు

ఒంగోలు, ఆగస్టు 13

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకాలో యింతవరకు సవ్యంగా వర్షములేదు. వర్షాభావంవల్ల ఋతుపవనపైర్లు వేసే కాలం వెళ్ళిపోతోంది. తాలూకాలోని వరదపీడిత ప్రాంతంలో తాగునీరు సరుకూడా లేక ప్రజలు నానాబాధలు పడుతున్నారు. గొడ్డుగోదా మేతలేదు. మేత యితర చోట్లనుండి కొని తెచ్చుకొనుటకు ప్రజలవద్ద డబ్బులేదు. గత సంవత్సరం అకాల వర్షముల వలన అనేక గ్రామాలలో పొగాకు పండలేదు. రైతులు విపరీతమైన కష్టనష్టములకు గురియై యున్నారు. ఇప్పటికీ ఎండలు కాస్తూనే వున్నవి. ఇప్పుడు పైర్లు వర్షవనందువల్ల రైతులు మరీ ఎక్కువ బాధలకు గురి అవుతారు. ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వం రైతులకు దీర్ఘకాల ఋణములు యిచ్చుటద్వారానూ, వ్యవసాయ కార్మికులకు పనులు చూపుటద్వారానూ అదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. (వి. వి.)

ఆక్రమిత స్థలాల స్వాధీనానికి చర్య

విజయనగరం మునిసిపల్ అధ్యక్షుని హామీ

విజయనగరం, ఆగస్టు 13

స్థానిక కాంగ్రెసు నాయకుని కోరుకు వనుగుర్తి సుబ్బారావు 20 సంవత్సరాలక్రితం ఆక్రమించిన స్థలం విషయంలో యింతవరకు ఎట్టి చర్యా తీసుకోలేదనీ, యీ క్షణం దు తీసుకుంటామనీ, అరవవార్డులో టి. యస్. నెం. 365 లో వున్న యింటిస్థలం మునిసిపాలిటీదనీ, దాని అస్థలం యితరులకు ఎలా దక్కుచున్నదీ తెలియదనీ, మునిసిపల్ సర్వే రిజిష్టర్లు తప్పుతడకలుగా వున్నాయనీ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ డి. వి. సత్యనారాయణ ప్రశ్నకు వైస్‌చైర్మన్ శ్రీ అప్పన్నదొర సమాధానం యిచ్చారు.

మునిసిపల్ సర్వేరికార్డులపై అధారపడే కంటే, హైదరాబాదు నుండి కొత్తరికార్డులు తెప్పించేవరకు సంబంధిత చైర్మన్ నిరుత్సాహంతో అన్నారు.

మ్యూనిసిపల్ ఆఫీసునుండి దొంగిలింపబడిన దైనందినపనిచిట్టా దర్యాప్తు జరుగుతున్నదని శ్రీ చిన్న ప్రశ్నకు సమాధానంయిచ్చారు.

ఇంటి పన్నుల ఆస్తిపన్ను వివరణ జరిపే అధికారం ఆస్తిపన్ను కమిటీకి యిస్తుంద వలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి తెలియజేశారు.

1963 మే 10 న కోరం లేనందున ఆగిపోయిన విజయనగరం మునిసిపాలిటీ సమావేశం ఆగస్టు 3 న చైర్మన్ అధ్యక్షతన జరిగింది. (వి. వి.)

మోతుకూరులో మార్క్సిస్టు పార్టీకి రాజీనామా

రామన్నపేట, ఆగస్టు 13

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరు గ్రామ శాఖ నమ్మిగుడు ఉంత రామయ్య; మార్క్సిస్టు పార్టీకి రాజీనామా చేస్తూ మోత్కూరు శాఖలోని మిత్రులందరూ రాజీనామా చేసి మాతృ సంస్థయైన భారత కమ్యూనిస్టు పార్టీలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో యిలా పేర్కొన్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ చీల్చి పోటీగా మార్క్సిస్టుపార్టీ ఏర్పాటైన సందర్భంలో వారి విప్లవవాదమందామనికి లోనై మార్క్సిస్టు పార్టీలో చేరాను. అప్పటినుండి మార్క్సిస్టుల ప్రకా బక్క కార్యక్రమాలను పూనుకోకపోగా కాంగ్రెస్ ప్రతిష్ఠానికిగాని, గ్రామ పెత్తందార్లకుగాని వ్యతిరేకంగా యే పోరాటం చేయలేదు. పైగా భారత కమ్యూనిస్టు పార్టీపై రివిజనిస్టులని దుష్ప్రచారం పోస్తున్నారు. సిద్ధాంత విభేదాలు వేరుపెట్టు. ప్రజా శ్రేయస్సును మరచి, మార్క్సిస్టులకానికి తోడ కాలు పనిచేసి మాతృ సంస్థను ద్రోహంచేసి పార్టీనుండివైదొలగి భారతకమ్యూనిస్టుపార్టీపై దండయాత్ర సాగించారు. వ్యక్తిగత ద్వేషాలను రగుల్కొల్పి, నాయకత్వాల పెనుగులాటతో 1963 జూన్ 22 న మరల మార్క్సిస్టు పార్టీని రెండుగా చీల్చారు వీరు మొదటి నుండి చిరిక సిద్ధాంతాన్ని ఆశయంగా పెట్టుకొని క్రమశిక్షణా రహితులై ఒకరిపై వొకరు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. కనుక మార్క్సిస్టుపార్టీ పక్షత్యాగానికి రాజీనామాచేస్తూ తిరిగి మాతృ సంస్థ అయిన భారత కమ్యూనిస్టుపార్టీలో చేరుతున్నాను. మాశ్యాకుడాశ మార్క్సిస్టు మిత్రు లందరూ వెంటనే మాతృ సంస్థలో చేరిపోవలసిందిగా కోరుతున్నానని శ్రీకుంటం రామయ్య విజ్ఞప్తి చేశారు.

దగదర్తి బంజరు సాగుదార్ల సమావేశం

దగదర్తి, ఆగస్టు 13

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, దగదర్తి గ్రామబంజరు సాగుదార్ల సమావేశం ఆగస్టు 8 వ తేదీన శ్రీ తాటిపెద్ల దండయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నెల్లూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చిదంబరం, దక్షిణ నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ షేకుబాషా, కార్యవర్గసభ్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి పాల్గొన్నారు.

పారెస్టు బంజర్లు, సాగుకు వీలుగావున్న భూమి కోరకై వ్యవసాయ కార్మికులు దళితతో పోరాడాలని సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చంద్రమౌళి అన్నారు.

నందాల్‌లో జరుగుతున్న అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘ మహాసభ ప్రాముఖ్యాన్ని గురించి భాషం వివరించారు. వ్యవసాయ కార్మికులు కమ్యూనిస్టుపార్టీ అండదండలు ఎప్పుడుపుంటాయని. కార్మికుడు తమకోర్కెల సాధనకై పోరాటానికి సిద్ధం గావాలని శ్రీ భాషం అన్నారు.

దగదర్తి గ్రామం చుట్టుప్రక్కల సాగుపనాయకులు అనేక వేల యకరాల భూమిని, పారెస్టు బంజర్లను సాగుకు ఉపయోగించాలని, ప్రభుత్వ నిరంకుశ దర్యాప్తు కార్మికులంతా ఏకమై వ్యతిరేకించాలని సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ చిదంబరం పేర్కొన్నారు.

సమావేశానికి బంజరు సాగుదార్ల కమిటీ 27 గురు సభ్యులతో ఎన్నుకొన్నారు.

పారెస్టు బంజరు సాగుదార్ల మహాసభ పెద్దమెత్తున దగదర్తిలో జరపాలని నిర్ణయించారు.

ఈ సమావేశంకు దాదాపు 200 మంది స్త్రీలు, పురుషులు హాజరయ్యారు.

100 తు. బంగారు స్వాధీనం

రాజమండ్రి, ఆగస్టు 11

రాజమండ్రి కోటిప్లుబస్టాండ్‌లో ఆగస్టు 6 వ తేదీన ఒక ప్రయాణీకుని వద్దనుండి వెంటర్ ఎక్సైజ్ అధికారులు 100 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని కస్టడీకి తీసుకున్నారు.

వ్యవసాయకార్మికుల కూలిరేట్లు పెంపుకు గ్రామాలలో ప్రచారం

ఆగస్టు 13 నుండి 30 వరకు నెల్లూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ శాఖల సమావేశాలు

నెల్లూరు, ఆగస్టు 12

వ్యవసాయ కార్మికుల కూలి పెంపుదలకు పార్టీశాఖలు గ్రామాలలో ప్రచారంచేయుట, తదితర కార్యక్రమాలకై ఆగస్టు 13 నుండి 30 వ తేదీవరకు తాలూకాలోని అన్నిశాఖా సమావేశాలు జరుపుటకు ఆగస్టు 7 న జరిగిన నెల్లూరు తాలూకా కమ్యూనిస్టు సమితిసమావేశం నిర్ణయాలు తీసుకొన్నది.

ఈ సమావేశం నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీసమితి కార్యాలయంలో శ్రీ నిమ్మల వెంకయ్య అధ్యక్షతనజరిగింది.

జిల్లాకమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య యిప్పటివరకూ జరిగిన దేశరాజకీయ పరిస్థితులపై వివేచన జరిపారు. పిదెంపల్లి జరిగిన తాలూకా పార్టీ మహాసభపై, తాలూకాలో పార్టీ నిర్మాణంపై శ్రీ పి. వేదాచలం మాట్లాడారు.

దాదాపు 40 గ్రామాలలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై చేసిన కృషినిగురించి కావన సమ్యుడు శ్రీ స్వర్ణ వేణయ్య వివరించారు. మార్క్సిస్టులు యీ విషయాల్లో చొరబడి ఉద్యమాన్ని ఎలా తప్పుదోవ పట్టించిందీ ఆయన పేర్కొన్నారు.

తదనంతరం ఈ నెల 13 నుండి 30 వ తేదీవరకు తాలూకాలోని శాఖా సమావేశాలు జరుపుటకు, ఆ సమావేశంలో యిటీవల ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన తనీఖీ వేతనాలు, అందులోని అవకతవకలు తెలియజేయుటకు, వ్యవసాయ కార్మికుల కూలి పేరకం పెంపునకు పార్టీ శాఖలు ఆ గ్రామాలలో ప్రచారం సాగించాలనియీ సమావేశం నిర్ణయాలు తీసుకొన్నది. తర్వాత కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది.

ఓంగోలు విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం

ఒంగోలు, ఆగస్టు 11

ఒంగోలు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ డి. శేషప్రసాద్ అధ్యక్షతన జరిగింది. విద్యార్థి నాయకులు, ఒంగోలు విద్యార్థి ఫెడరేషన్ నిర్మాణంలో ఒకరైన శ్రీ డి. శంకరయ్యశాంతి స్వాతంత్ర్యం - అప్పుడయం అనే అశయాల గురించి వివరించారు. ఒంగోలులో విద్యార్థి ఫెడరేషన్ నిర్మించుటలో ఎదుర్కొనిన చిక్కులు, ఫెడరేషన్‌పై యితర రాజకీయ పక్షాల దుష్ప్రచారాన్నిఖండిస్తూ మాట్లాడారు.

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాశాలవిద్యార్థుల అవసరాలను గురించి, ఎన్నికల ప్రాతిపదికగురించి, విద్యార్థిపుద్యమ విధానాలగురించి, చెప్పారు శ్రీ వి. ప్రకాశరావు ప్రవేశపెట్టిన సవరణతీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

పెద్దాపురం తాలూకా యల్లమిల్లిలో అగ్ని ప్రమాదం

పెద్దాపురం, ఆగస్టు 12

తూ. గో. జిల్లా పెద్దాపురం తాలూకా యల్లమిల్లి గ్రామంలో ఆగస్టు 2 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి. దాదాపు రు. 20 వేల విలువగల ఆస్తి నష్టం సంభవించింది.

అగ్నిప్రమాదంలో 24 ఇండ్లు, కరెన్సీ, బంగారం వస్త్రాలు కాలిపోయాయి అగ్ని ప్రమాదం వలన దాదాపు 50 కుటుంబాలు నిరాశ్రయులైనారు.

అగ్నిప్రమాద వార్త చేరగానే పెద్దాపురం నుండి ఫైర్ ఆఫీసర్ శ్రీ హుస్సేన్ నాయకత్వాన అగ్నిమాపక సిబ్బంది యల్లమిల్లి గ్రామంవెళ్ళి అదికష్టం సంభవించకుండా మంటలను అదుపులోకి తెచ్చారు.

తిరుమల కొండపై గోగర్భ నీటి సరఫరా పథకం

తిరుపతి, ఆగస్టు 11

తిరుపతిలోని తిరుమల కొండపై గోగర్భ నీటిసరఫరా పథకానికి ఆగస్టు 5 వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఈ నీటి సరఫరా పథకంవల్ల తిరుమల కొండపై రోజుకు 16 లక్షల గ్యాలన్ల నీరు లభ్యమౌతుంది.

పాలకొల్లులో పాల సొసైటి ఏర్పాటు

నర్సాపురం, ఆగస్టు 11

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా పాలకొల్లులో యిటీవల పాల సొసైటి నొకదానిని ఏర్పాటు చేశారు. దాని ద్రాంది ఒకటి నర్సాపురంలోకూడా ఏర్పాటు చేయబడింది.

ఇంతవరకు నర్సాపురంలో 2, 3 శాతం వెణ్ణగల పాలు లభ్యంకావు. ఇప్పుడు 5 శాతం వెణ్ణగల పాలు లీటరు 1 రూ. కి లభ్యమవుతున్నాయి పుష్కలంగా పాలు సరఫరా చేస్తున్న పాల సొసైటిని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

క్షేమలు

గొల్లప్రోలులో రైల్వే సౌకర్యాల పెంపుదలకు విజ్ఞప్తి

వ్యాపార కేంద్రమైన గొల్లప్రోలుకు తగినట్లుగా రైల్వే సౌకర్యంలేక పోవటం ఎంతైనా శోచనీయంగా వుంది.

అయ్యా!

గొల్లప్రోలు స్టేషనునుండి మిర్చి, నెయ్యి, నూనె, వత్తి వగైరా వంటకాలు విరివిగా ఇండియాలో ఉత్తర రాష్ట్రములకు ఎగుమతి అగుచున్నవి. పల్లి వగైరా సరకులు, మద్రాసు, కేరళ, రాష్ట్రములనుండి దిగుమతి అవుతున్నాయి. వ్యాపార కేంద్రమగుటవల్ల అన్ని ప్రాంతములనుండి నిత్యము విరివిగా రాకపోకలు జరుపుచుండును. చుట్టు ప్రక్కల 20, 25 గ్రామములనుండి ప్రజలు గొల్లప్రోలు రైల్వే స్టేషనునుండి మద్రాసు ప్రయాణము సాగించవలసి యున్నది. ఇలాంటి పరిస్థితులలో మధ్యాహ్నము 12 గంటలకు ఒక పాసింజరుతర్వాత, రాత్రి 11 గంటలవరకు మద్రాసువైపు వెళ్ళు ఉపయోగకరమైన పైలు లేదు. అదేప్రకారము కరక్తాపైపు వెళ్ళుటకు మధ్యాహ్నము 1 గంటకు ఒక ఎక్స్‌ప్రెస్ తర్వాత ఏదైనా రైలులేదు.

అందువలన ప్రజలు అనేక యిబ్బందులకు లోనవవలసివస్తున్నది. కరు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు గొల్లప్రోలు స్టేషనులో ఆగుటకు యత్నాలు చేయుంది. యీ వ్యాపార కేంద్రానికి తగినట్లుగా యోచించి. ప్రయాణ సౌకర్యములు కలుగజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇట్లు
మురుపెళ్ళ వెంకటరత్నం
గొల్లప్రోలు

బెల్లంపల్లిలో పోస్టాఫీసు దుస్థితి

అయ్యా!

ఆదిలాబాద్‌జిల్లా బెల్లంపల్లి పోస్టాఫీసులో ఆగస్టు 6 వ తేదీన రసీదు పుస్తకాలు లేవని పోస్టుమాష్టరు మనియార్డర్లు తీసుకోవడానికి నిరాకరించాడు. మనియార్డరుకు చెల్లించవచ్చిన అనేకమంది నిరుత్సాహంతో తిరిగి వెళ్ళారు. ఈ పోస్టాఫీసులో తరచు ఇలాగే జరుగుతూ వుంటుంది. ఒక్కొక్కసారి స్టాంపులుండవు. కవర్లు, కార్డులుకూడా వుండవు. ఒక్కొక్కసారి టెలిగ్రాంఫారాలు, రిజిష్టర్ ఎన్వాలెడెమంటు ఫారాలుండవు. ఈ పోస్టాఫీసు దుస్థితికి స్థానికప్రజలు చాలా విసుగు చెందుతున్నారు.

ఇట్లు,
జె. కుమారస్వామి,
బెల్లంపల్లి.

భీమవరంలో వ్యభిచార గృహాల అదుపుకై విజ్ఞప్తి

అయ్యా,

భీమవరంలో క్లబ్బులు; వ్యభిచార గృహములు, బాలా విధవలనిడిగా పాడుకున్నాయి. వీటిపై స్థానిక పోలీసువారు ఎలాంటి చర్య తీసుకోవటం జరుగలేదు. వీటికి రోడు, రోడ్డుప్రక్కలు, పోలీసు బీట్లవద్ద, సినిమా హాళ్ళవద్ద నవారుబిడ్డి అట. దగ్రము అటజరుగుతూ నిరాటంకంగాజరుగుచున్నవి.

జూలై 27 తేదీ రాత్రి సుమారు 10 గంటలకు ఏ. ఏ. రోడ్డుపై వర్షంవద్ద నవారుబిడ్డ ఆడ అడుచుండగా కొంతమంది యువకులు అడుటకు వీలులేదని అభ్యంతరపెట్టి జూడ పరికరములను లాగివేసినారు. ఆ పట్ల ఆడించుచున్న రౌడీలంతా ఏకమై ఆ యువకులను కొట్టుటకు సిద్ధపడ్డారు. ఇదే విషయం పోలీసు స్టేషన్‌లో రిపోర్టుచేయగా ఇంతవరకు వారిపై ఏ విధమైన తర్వ తీసుకొనలేదు. వెంటనే పై అధికారులు కలుగజేసుకొని గ్రామంలోని ఆసాంఘికచర్యలను అదుపులో పెట్టవలసిందిగా కోరుచున్నాను. ఇట్లు

నల్లం వెంకట్రాయుడు, భీమవరం.

క్షౌరశాలలను రిజిస్ట్రేషన్ వర్తింప జేయరాదు

అయ్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాప్స్ ఎస్టాబ్లిషుమెంటు చట్టం ద్వారా క్షౌరశాలల రిజిష్టర్ చేయించాలని తెలిపారు. కాని, ఈ విధానం వర్తింప చేయరాదని విజ్ఞప్తి చేసుకుని ఒక సంవత్సరం అవకాశమిచ్చి, తరిగిరి రిజిష్టర్ చేయాలని నిర్బంధిస్తూ నోటీసులు పంపుతున్నారు.

క్షౌరశాలపై విధిస్తున్న వృత్తి పన్ను ప్రజలెప్పుడూ కొనగించవలసినదిగా. కొన్ని సంవత్సరాలనుండి, ఆంధ్రప్రదేశ్ క్షౌర వృత్తి సంఘీయులు ఆందోళన చేస్తున్నారు. వాటిని కొనగించలేదు సరికదా, మరొక చట్టం ద్వారా క్షౌరశాలలను రిజిష్టర్ చేయించాలని, వేరువృత్తిదారులను అనేక యిబ్బందులకు గురిచేస్తున్నారు.

ఈ వృత్తిదారులపై యీ చట్టాన్ని అమలు పర్చినందున వచ్చే ప్రయోజనమేమి దో తెలియకుండా వున్నది. ఈ విషయమై మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని స్వయంగా కలుసుకొని తమకు యీ చట్టం వల్ల కలిగే యిబ్బందులను తెలియచర్చాడు. కాని వారు పరిశీలించి రద్దు చేస్తామని తెలియజేశారు. కాని లేబర్ డిపార్టుమెంటు వారు నిర్బంధం చేస్తూనే వున్నారు.

కనుక ప్రభుత్వం వెంటనే తీర్పు చేస్తు కొని, యీ క్షౌరశాలను షాప్స్ ఎస్టాబ్లిషుమెంటు చట్టంనుండి తొలగించాల్సిందిగా కోరుచున్నాను. ఇట్లు

వనుగుర్తి రాజారావు ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ క్షౌర వృత్తిదార్ల సంఘం.

అదనపు బస్సుల ఆవశ్యకత

అయ్యా!

సిద్ధాంతం - ఆలమూరు గోదావరి బ్రిడ్జి నిర్మించుట, వంతెనలు తెరచి రెండు సంవత్సరములు కావస్తుంది. కాని యింతవరకు ప్రయాణీకులకు కావలసిన బస్సురూట్లలో ఆర్.టి.సి. వారు బస్సులను నడిపించుటలేదు. స్వర్గీయ కళా వెంకట్రావు కృషి ఫలితంగానే ఈ బ్రిడ్జి మన రాష్ట్రమునకు అందులో ఉభయ గోదావరులను కలిపేందుకు కేంద్రమధ్యత్వం వహించుటచేసుటంజరిగింది. నిడదవోలు, రాజమండ్రిలమధ్య ప్రయాణీకుల రద్దీ తగ్గుకుండు అరికించాం. కాని అన్ని రూట్లలో బస్సులను నడిపించకపోవుట వలన, నిడదవోలు స్టేషనులో ప్రయాణీకుల రద్దీ విపరీతంగా తగ్గలేదు, పైగా పెరిగిపోయింది. అందుకు వెంటనే ప్రభుత్వం తర్వ తీసుకొనవలసి బస్సు గోదావరిలో అన్ని రూట్లనుండి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని తాలూకా కేంద్రాలకు బస్సులను నడిపించవలసినదిగాను. అదంట - సిద్ధాంతం రోడ్డును వెడల్పు చేసి బస్సు రూటును కలవవలసినదిగాను. ఈ విధంగా ఆర్. టి. సి. వారి చిన్న బస్సులు నడిపించవలసినదిగాను. నల్లజర్ల నుండి కోడేరు రోడ్డుగా, కోడేరు నుండి మార్టేరునరకు ఉన్న రోడు చూడ్డానికి పాడైపోయినందున వెంటనే రోడ్డు మరమ్మత్తు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
నెక్కంటి వెంకట జగన్నాథరావు, బి. ఏ.
అదంట పిక్కా రైతు సంఘం,
అధ్యక్షుడు.

ఉస్మానియా విద్యార్థులపై నిర్బంధాలు

అయ్యా,

ఉస్మానియా విశ్వవిద్యాలయంప్రాంతంలో హెచ్. యస్. సి ప్యాసైన విద్యార్థులను మార్కులు సమస్యలేకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు లోగడ చేర్చుకొనేవారు. ఈసంవత్సరంకూడా లోగడవిధంగానేఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులను ఆంధ్ర విశ్వ విద్యాలయ కళాశాలలో చేర్చుకొనటం జరిగింది. కాని ఇప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయ హైస్కూళ్ళలో హెచ్.యస్.సి.లో 230 మార్కులకు తక్కువవచ్చిన వారిని ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలలో చేర్చుకొనేవారు ఇటీవల జాబితాను పంపినట్లుగా తెలుస్తున్నది. ఆ జాబితాల మేరకు 230 మార్కులకు తక్కువ వచ్చినవారికి టి. సి. లు ఇచ్చి పంపడం గూడా జరిగింది. ఈ పద్ధతిగా జరుగుటవలన విద్యార్థులకు అనేక బాధలను గురిఅగుచున్నారు. ఈ విధమైన జాబితాలను వెంటనే ఉపసంహరించుకొనవలసినదిగా కోరుచున్నాను.

వాకిరెడ్డి సాంబశివరావు
ప్రెసిడెంటు
కొడవటిగల్లు సంఘాలు.

శ్రీమతి సత్యవతి విజయం

కాగజ్‌నగర్ మున్సిపల్ ఉపఎన్నికలలో

కాగజ్‌నగర్, ఆగస్టు 13

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ తాలూకా కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ 2 వ వార్డు శ్రీ రిజర్వేషనుపై జరిగినఉపఎన్నికలో పట్టణ కమ్య

రేడియో

గురువారం ఆగస్టు 15
శక 1890 * శ్రావణ 24

విజయవాడ

357.1 మీ 840 కిలోసైకిళ్లు

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసార విశేషాలు: 6.10 మాతృ వందనము - దేశభక్తి గేయం: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పాలం పనులు: 7.00 తె. వా: 7.15 ఎగ్రకోటపై స్వాతంత్ర్య పతాకోత్సవం: 8.10 అం. వా: 8.20 హిం. వా: 8.30 జే గంటలు. సంగీత రూపకం: 9.00 'జననీ జన్మభూమి'. పిల్లల ప్రత్యేక కార్యక్రమము: 9.30 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మొహమ్మద్ ఖాసింసాహెబ్. క్లారినెట్: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 హై. రిలే 3.00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 'అమ్మా! భాషతో' - రూపకం: 6.30 చిత్తరంగిణి - పిల్లల సంగీతం: 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ ఎ. తె. 7.45 హై. రిలే: 8.30 ఢిల్లీ నుండి రిలే: 8.40 గానసుధ: 8.45 హై. రిలే: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 విలు భారత రూపక కార్యక్రమం: 10.00 శ్యామంగుడి వివాహ అయ్యర్: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం: మంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని. అన్నమాచార్య కీర్తనలు: 7.00 తె. వా: 7.10 ఎగ్రకోటపై స్వాతంత్ర్య పతాకోత్సవం: 8.10 అం. వా: 8.20 హిం. వా: 8.30 మారెళ్ళ కేశవరావు - వయోలిన్: 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మారెళ్ళ కేశవరావు: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - "సుదీర్ఘుండాలు" సంక్షిప్త శబ్దచిత్రం: 3.00 గ్రామ బాల రాజ్యం - పిల్లల ప్రత్యేక కార్యక్రమం: 3.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా - ఉర్దూ (హైదరాబాద్. కడపటి మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామలక్ష్మి. దేశభక్తి గేయము. 7.00 తె. వా: 7.15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 7.30 చిత్రసీమ: 7.45 ఎమ్. ఎస్ సుబ్బులక్ష్మి: 8.30 పరిణయ తరంగ - శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 8.45 దేశభక్తి గీతాలు: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 అఖిల భారత రూపక కార్యక్రమం: 10.00 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సైకిళ్లు)

పొ॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రము

పొ॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సైకిళ్లు)

పొ॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ 1060 కిలో సైకిళ్లు

మధ్యాహ్నం: 2.00 వాద్యసంగీతం: 2.10 ఉ. వా: 2.20 అంబాదాస్ అత్తే - వయోలిన్: 2.50 సుగుణ సంగీతం: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 7.30 ఆస్క్ మీ నథింగ్: 8.00 నాటక (హిందీ): 8.10 రేడియో న్యూస్‌రీల్: 8.40 అంబాదాస్ అత్తే - వయోలిన్: 9.00 చిత్రపటీ పే: 9.10 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము. 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సైకిళ్లు)

ఉదయం: 6.57 వందేమాతరం. మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.10 ఎగ్రకోటపై స్వాతంత్ర్య పతాకోత్సవం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

సా॥ 6.30 నుండి 6.05 వరకు

60.98 మీటర్లపై గూడా

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 పాంతీయ కెయిదిగీత్: 6.30 మహిళా మండలి. స్త్రీల కార్యక్రమం 7.00 తె. వా: 7.15 అంబలి: 7.30 చిత్రగానం: 8.00 అన్నమ్ పిరందాన్ సంగీత యాత్రకం: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.40 వాద్యసంగీతం. 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ధర్మపురం పి. స్వామినాథన్. ఫ్లూట్ గేయాలు: 10.00 చిత్రగానం 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

వివిధ ప్రాంతాలలో బ్యాంకి ఉద్యోగుల నిరసన సమ్మె

సామాజిక అజమాయిషి బిల్లుకు నిరసనగా

బొంబాయి, ఆగస్టు 12

బ్యాంకు బిల్లులోని 38 ఎ. డి. కి నిరసనగా ఆగస్టు 7 వ తేదీన శ్రీకాకుళం జిల్లా బొబ్బిలిలోని అన్ని స్టేట్ బ్యాంకుల ఉద్యోగులు పూర్తిగా సమ్మె చేశారు. ఆంధ్రా బ్యాంకు ఉద్యోగులు 3 గంటలు సమ్మె చేశారు.

గురజాలలో

గుంటూరుజిల్లా గురజాల స్టేట్‌బ్యాంకు ఉద్యోగులు అంతా బ్యాంకులపై సామాజిక అజమాయిషీ బిల్లులోని 38 ఎ. డి. సెక్షన్‌కు నిరసనగా ఆగస్టు 7 వ తేదీన సమ్మె చేశారు.

రామచంద్రపురంలో

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలో సుమారు 100 మంది బ్యాంకు ఉద్యోగులు ఆగస్టు 7 వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. సాయంత్రం ఊరేగింపులో 38 ఎ. డి. వల్ల సంభవించబోయే పరిణామాలను ఉపన్యసించుకోవాలని నినాదాలిచ్చారు.

మండపేటలో

తూర్పుగోదావరిజిల్లా మండపేట పట్టణంలోని స్టేట్ బ్యాంకు, ఆంధ్రబ్యాంకు ఉద్యోగులంతా బ్యాంకు 38 ఎ. డి. కి నిరసనగా ఆగస్టు 7 న సమ్మె జరిపారు. పట్టణంలో జరిపిన ఊరేగింపులో 38 ఎ. డి. వి. ఉపసంహరించుకోవాలని, బ్యాంకులను జాతీయం చేయాలని, మోరార్జీ దేశాయ్ అనే నినాదాలు చేశారు.

పోలవరంలో

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరంలోని బ్యాంకు ఉద్యోగులు బ్యాంకులపై విధించిన సామాజిక అజమాయిషిబిల్లులోని సెక్షన్ నూనియన్‌హక్కులను హరించే 38 ఎ. డి. కి నిరసనగా ఆగస్టు 7 న సమ్మె చేశారు.

నర్సాపురంలో

బ్యాంకింగ్‌చట్టంలోని 38 ఎ. డి. కి నిరసనగా పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలోని స్టేట్ బ్యాంక్ ఉద్యోగులంతా ఆగస్టు 7 న పూర్తిగా సమ్మె చేశారు. ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు కూడా యీ సందర్భంలో వారికు కలసి 3 గం॥ పాటు సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకింగ్ చట్టంలోని 38 ఎ. డి. ని 54 ఎ. డి. వి ఉపసంహరించుకోవాలి అని నినాదాలిచ్చారు.

నాటుపొగాకు వాండింగు అక్టోబరు 31 వరకు పొడిగింపు

నిడదవోలు, ఆగస్టు 11

ఈ సంవత్సరం కూడా నాటుపొగాకు అమ్మకంలేక నిల్వ ఉండిపోయింది. కానీ, పీకలేక రైతాంగం బాధపడుతున్నారు నాటుపొగాకు వాండింగు చేయవలసివుంది. ఆ గడువు దినెండు 31 వ తేదీవరకు పొడిగించవలసిందిగా కోరుతూ హైదరాబాద్ సెంట్రల్ ఎక్సైజు కలెక్టరుకు ప్రభాకరావు ఆ గడువును అక్టోబరు 31 వ తేదీ వరకు పొడిగించారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని వాండింగ్ ఆర్డరు 31 వ తేదీలోగా చేసుకొన్నట్లు కనుక అవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా రైతాంగాన్ని కోరుతూ కాసన పత్రికలు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక ప్రకటన చేశారు.

అక్టోబరులో చిత్తూరు జిల్లా రచయితల మహాసభ

చిత్తూరు, ఆగస్టు 12

చిత్తూరుజిల్లా రచయితల మహాసభల కార్యక్రమ వివరాలను కన్వీనరు శ్రీ ఎస్. మునుస్వామి ఇలా ప్రకటిస్తున్నారు:

"మహాసభలు అక్టోబరులో మొదటి వారంలో జరుగును. పాల్గొనదలచిన రచయితలు, వక్తలు, కవులు సాహిత్య అభిమానులు కన్వీనరుకు ప్రాప్తి రెండు రూపాయలు ప్రతినిధిరుసుము పంపవలసి దరఖాస్తుపారం పంపవలెను. తరువాత ఉపన్యాసకులు వరుసగా పాల్గొనుటకు లేక్కలను పంపుదు.

"మహాసభలు మూడు రోజులు జరుగును. (1) నేటి రచయితలు-సమస్యలు, (2) సాహిత్య విమర్శనాలు స్థానం (3) పరిపాలనా, బోధనాభాషగా తెలుగు (4) కథా సాహిత్యం. (5) గేయసాహిత్యం అను అంశములపై సామూహికచర్చలు జరుగును.

ప్రతినిధులు తమకే విషయము ఆసక్తి కలదో ఆ అంశములను వివరించి సామూహిక చర్చలో పాల్గొనవచ్చును.

ప్రతినిధులు తాము పాల్గొను సామూహిక చర్చా విషయములను వివరించి తమ అభిప్రాయములను వ్యక్త పరచుటకు సిద్ధముగా రాగోరు చున్నారు.

"ఉపన్యాసము లిచ్చుటకు, ప్రసంగ వ్యాసములు చదువుటకు పెద్దలను ఆహ్వానించు చున్నాము. కవి సమ్మేళనము వినోద కార్యక్రమములు విద్యార్థులవి.

"పుస్తక ప్రదర్శనలో ప్రదర్శించుటకై ప్రచురణ కర్తలు, రచయితలు తమ గ్రంథములను సొంత బస్సులో విస్తరించు 15.వ తేదీ లోగా కన్వీనరుకు పంపవలెను.

ఈ విషయమున చిత్తూరు జిల్లా లోకల్ లైబ్రరీ ఆథారిటీ వారి సహకారమును కోరియున్నాము.

కార్యక్రమమునకు సంబంధించిన పూర్తి వివరములు 15 రోజులకు ముందుగా ప్రతినిధులకు తెలియజేయబడును.

మహా సభలను గూర్చి అన్ని విధములగు ఉత్తర ప్రత్యుత్తరములను ఎస్. మునిస్వామి, కన్వీనరు, చిత్తూరు జిల్లా రచయితల మహాసభలు, చిత్తూరు చిరునామాకు వ్రాయవలెను.

రామరాజభూషణ సాహిత్యపరిషత్తు సమావేశం

తీపువరం, ఆగస్టు 9

శ్రీ రామరాజ భూషణ సాహిత్య పరిషత్తు వార్షిక సర్వసభ్య సమావేశం జూలై 27 వ తేదీన స్థానిక వాణీ ట్యుటోరియల్ కాలేజీలో శ్రీ మేడూరి వెంకట ప్రభాకరరావు అధ్యక్షతన సమావేశమైంది. శ్రీ భూపతిరాజు రామకృష్ణం రాజును ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

"భూషణ కిరణావళి" వ్యాసములను పంపిన కవులకు వాగ్దానము మేరకు సొమ్ము పంపుటకు తీర్మానించారు. ఈ సమావేశమలో ఇటీవల కీర్తిశేషులైన అద్దేపల్లి నాగగోపాలరావు, జంధ్యాల దుర్గాప్రసాదశాస్త్రి గార్ల ఆకాల మరణానికి గాఢ సంతాపం తెలుపుతూ తీర్మానించారు. (వి. వి.)

ఖమ్మంజిల్లా కలెక్టర్ "తుగ్లక్" నిర్ణయం

వైరా ప్రాజెక్టుప్రాంత రైతాంగం ఆందోళన

వైరా, ఆగస్టు 12

ఖమ్మం జిల్లా వైరా ప్రాజెక్టులోని 4 వేల ఎకరాలకు మాత్రమే నీరందే నీటిని మొత్తం 20 వేల ఎకరాల ఆయకట్టుకు పదలాలనే, జిల్లా కలెక్టర్ ఆ మేరకు నిర్ణయం పై రైతాంగం తీవ్ర ఆందోళన చెందింది.

వెంటనే నీరారంభించి ప్రాజెక్టు నిండునంత వరకే ఆయకట్టు కింద పారాలనే గాని, పై పారాలనే గాని నీరు పదలాలని ప్రాజెక్టు రైతాంగం పదుకొనుటకు నిశ్చిత్తి చేసింది.

వైరా ప్రాజెక్టుకింద అయిదు తరి, పక్షిపాడు, కల్లి దాదాపు 20 వేల ఎకరాల ఆయకట్టున్నది. ఈ ప్రాజెక్టుకు నీటి వనరులు చాలా తక్కువ వర్షాలపై ఆధారపడవలసిన ఈ ప్రాజెక్టు 7, 8 సంవత్సరాల కొకసారి నిండుకోవడం. మరోసారి పూర్తిగా నింపక ఆయకట్టులోని కొంత భాగానికి నీరు వదలడం పరిపాటైపోయింది. అదేవిధంగా యీ సంవత్సరం ఈ ప్రాంతమలో వర్షాలేక ప్రాజెక్టునిండకపోవడం రైతాంగం ఆందోళన చెందుతున్నారు. వర్షాభావంతో పూర్తి నిండుదన్నా నీళ్ళ నమ్మి యీ రైతాంగం వరిసాగు అమాంతంగా పరిమించింది. ఈ పరిస్థితులలో జిల్లాకలెక్టరైన పట్టిపట్టుకొని 11 అడుగుల నీరు మాత్రమే వదిలారు. పూర్తి పూర్తి ఉపకు తరుణం వాటుతుందనుకున్న రైతులు నిరాశపడవలసి వచ్చింది. ఇప్పుడు నడిపోయేటంత వరకు కాలవలకు నీరు వదలాలని ప్రాజెక్టు రైతాంగం జిల్లాకలెక్టరుకు, ఇరిగేషన్ అధికారులకు అనేక సార్లు విన్నవించుకుంటే తప్పలేదు. ఇరిగేషన్ అధికారులు అర్. డి. ఓ. ఇరిగేషన్ అధికారులు ఎన్నిసార్లు వచ్చి ఆయకట్టు గ్రామాల రైతులను సమావేశపరచి సందర్శించి రైతాంగం, అధికారులను ఎన్నో విషయాలు విన్నవించారు రైతులు. రైతు సతీమణి చెప్పినదంతా ఎకరువుపెట్టి, తరగతులు నిర్ణయం మీకే జిల్లాకలెక్టరు తెలియజేశారు.

తుగ్లక్ నిర్ణయం

ప్రాజెక్టులోని 10 అడుగుల నీటి మొత్తం ఆయకట్టుకు పదలాలని దేవుడైపై భారంపేసి వర్షం కొరకు ఎదురుచూసినట్టు రైతాంగానికి కలెక్టరు సందేశం — పుష్కలంగా ప్రాజెక్టు నిండా 18½ అడుగుల నీరుంటేనే, పరిపరి అన్నట్టుగా నరిపోతుందనీ, యీ నిర్ణయంవల్ల మేము చాలా నష్టపోతామని రైతాంగం మొర్రపెట్టినప్పటికీ, తన నిర్ణయాన్ని మార్చుకోక నీరు వదలండని ఇరిగేషన్ అధికారులకు ఆర్డరు ఇచ్చారు. దీనితో రైతాంగంలో తీవ్ర ఆందోళన జనుదేరింది. వర్షాలు పడవలసిన జులైలో కాస్తైన పోయినవి. ఎంతో పెద్ద వర్షాలు పడితేగాని ప్రాజెక్టు నిండదు. ఇప్పుడు పున్న 10 అడుగులనీరు 4 వేల ఎకరాలకు మాత్రమే సరిపోతుంది. ప్రాజెక్టునిండుతుందనే ఆశయేమాత్రం లేదు. లోగడ అనేకసార్లు ఎంత నీరున్నదేలంటే ఆయకట్టు పదులుతూండేవారు. మిగతా భూమిలో కొన్న, మొక్కజొన్నవగైరా మెట్ట పంటలువేసుకోవలసిరావచ్చు. కాని యీసంవత్సరంరెండోపంట 'రేపటిమాటేగా' అంగే పరిస్థితి వచ్చింది. "పిల్లల్లో మెకులు ఏసి తిక్కల్ని పుసిగొట్టాలి" నట్లు జిల్లా కలెక్టరు పున్న కొద్దినీటిని అయకట్టు మొత్తానికి పదిరి. రైతాంగంలో అలజడి రేకెత్తించాడు. కనుక ప్రభుత్వం వెంటనే విచారించి, ప్రాజెక్టులో నీరు పున్నంతవరకే సరిపోను ఆయకట్టుకు పైభాగానికైనా, క్రింది భాగానికైనా నిర్ణయం చేయాలని ప్రాజెక్టు రైతాంగం విజ్ఞప్తి చేస్తున్నది.

మోటారు యాక్టర్ శ్రీ యం. వినోద్ 989 వ ప్రదర్శన

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 12

ఏలూరులోని గౌరీ సిండికేట్ వద్ద మోటారు యాక్టర్ శ్రీ ఎం. వినోద్ కి జూలై 21 వ 989 వ ప్రదర్శన యిచ్చారు. అలాగే నీకాశ్ వరాజు (రాజీవ్), బహుళ్ళ ప్రాంతి నయం, మరియు. మిమిక్రీ, కోకిల గాత్రాలు మొదలు బొమ్మ, కాటుక, ముద్దు పెట్టుకున్నా పురుషులకు ఆశ్చర్య కలిగిస్తుల చేశారు. 24 సంవత్సరముల వయస్సుగల యువకుడు ప్రదర్శన లిచ్చిన శ్రీ వినోద్‌ను పురస్కరించి అభినందించారు.

చిలకలూరిపేటలో చుండూరంగ నాయకులు

కళాశాల ప్రారంభం

చిలకలూరిపేట, ఆగస్టు 11

గుంటూరుజిల్లా నర్సారావుపేట తాలూకా చిలకలూరిపేటలో ఆగస్టు 1 వ తేదీనచుండూరంగనాయకులు కళాశాలను శ్రీ చుండూరు సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

సభకు చుండూరంగనాయకులు అధ్యక్షత వహించారు. కళాశాల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మాట్లాడుతూ ప్రముఖులు ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను పరిచయం చేస్తూ, కళాశాల అభివృద్ధికి అందరూ సహాయ సహకారములు అందించవలసిందిగా కోరారు. సభానంతరం సమావేశమై ఎం. ఏ., బి. కాం. తరగతులు ప్రారంభించవలసినదని ప్రభుత్వానికి తీర్మానం చేసింది.

విశాఖలో చిత్రకళా ప్రదర్శనం

విశాఖపట్నం, ఆగస్టు 11

స్థానిక చిత్రకళా పరిషత్ వారిచే విశాఖపట్నంలో దసరా పండుగలో తృతీయ వార్షిక చిత్రకళా ప్రదర్శన జరుపబడును. చిత్రకారులు తమకు చిత్రాలను పంపదలచిన 23వ తేదీలోగా కన్వీనరు కె. ఎం. వి. రామారావు, చిత్రకళా పరిషత్, ఇందిరా స్క్వేర్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. 1 కి పంపి వివరాలు పొందవచ్చును.

చుండుపల్లిగ్రామ ఉప సర్పంచ్ తొలగింపు

కొత్తగూడెం, ఆగస్టు 12

చుండుపల్లిగ్రామ పేజరు పంచాయతీ సమితి ఉప సర్పంచ్ శ్రీ హెచ్. పాపాలాల్, పంచాయతీ మెంబర్లయిన శ్రీయుతులు డార్జి విట్టల్, పులి రాజారాం భూక్యాబాబు, వల్లె వెంకన్నలను పంచాయతీ సమితి సభ్యత్వం నుండి తొలగించివేశారు. వారు గత నాలుగేళ్ళ పంచవర్షాల నుండి వృత్తి పన్ను, ఇంటి పన్ను కట్టుచుండు పంచాయతీ సమితి మెంబర్లుగా అన్నట్లుండి ప్రభుత్వం ప్రకటించింది.

తాడేపల్లిగూడెం సబ్ ఆఫీసు నుండి ఎల్. ఎ. సి. పట్టాదార్ల సర్వేసింగ్ తరలింపు

నిడదవోలు, ఆగస్టు 12

తాడేపల్లిగూడెం ఎల్. ఐ. సి సబ్ ఆఫీసు ఏలూరు ప్రాంత ఆఫీసులో కలిపివేయడం జరిగింది. అందువల్ల ఎల్. ఐ. సి పట్టాదార్ల సర్వేసింగ్‌ను ఏలూరు ప్రాంత ఆఫీసు మార్చడం జరిగింది. అందువల్ల ప్రాంత ఆఫీసు ఎల్. ఐ. సి ఆఫ్ ఇండియా మునిసిపల్‌రోడ్, ఆగిరిపల్లి, పోస్టుబాక్స్ నెంబరు 5 ఏలూరు (పశ్చిమ గోదావరిజిల్లా) అనువునా తమ తమ ప్రస్తుతములు జరపవలసిందిగా దివిజనల్ మేనేజరు కోరుతున్నారు.

రాజమండ్రి మహిళా కళాశాలకు లక్ష రూపాయల విరాళం

మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

రాజమండ్రి, ఆగస్టు 12

రాజమండ్రి పట్టణంలో స్థానికంగున్న రాజలక్ష్మీ శ్రీలు కళాశాలకు లక్ష రూపాయల విరాళంగా ఇవ్వాలని రాజమండ్రి పురపాలక సంఘ అత్యవసర సమావేశం తీర్మానం చేసింది.

విరాళంగా ప్రకటించిన మొత్తంలో రు 25 000 ప్రస్తుతం ఇవ్వాలనీ, మిగతా రూపాయి శతసంవత్సరాలలో ఇవ్వాలని శ్రీ వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమైన పురపాలక సంఘ కౌన్సిలర్ల సమావేశం చేసిన తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీలు కళాశాల కార్యదర్శి లక్ష్మీసాయిలు కళాశాలకు విరాళంగా ఇవ్వాలని కోరుతూ రాసిన ఉత్తరంపై పురపాలక సంఘ అత్యవసర సమావేశం జరిపి దక్షిణ రాష్ట్రపతి పరిపాలనలో తెలుగులో చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు ప్రవేశపెట్టిన నోటీసుపై చర్చించి కౌన్సిల్ పై విధంగా తీర్మానం చేసింది.

రు. 6 వేల వాషింగ్ అలవెన్సు స్వాహా

పశ్చిమ గోదావరిజిల్లా వీరవాసరం హయ్యర్ సెకండరీస్కూలు మేనేజిమెంటులో

భీమవరం, ఆగస్టు 12

భీమవరం తాలూకా వీరవాసరం ఎం ఆర్. కె పరిషత్ అహమ్మద్ సెకండరీ స్కూలులో ఎన్ సి సి. ఇన్స్పెక్టరు మేనేజిమెంటుకో తమ్ముకై గత 5 సంవత్సరాలనుండి ఎన్. సి సి. విద్యార్థులకు ఇవ్వవలసిన వాషింగ్ అలవెన్సు సుమారు 6 వేలు యివ్వకుండా స్వాహా చేశారు.

ఈ విషయంపై హైస్కూలులో చదివిన పాత విద్యార్థులు యిచ్చిన రిపోర్టుపై జూలై 7 వ తేదీన డి. ఇ. ఓ. గారు దర్యాప్తు జరిపారు. దర్యాప్తు సందర్భంలో స్కూలు విద్యార్థి శ్రీ తాడిపర్తి సుబ్బారావు ఎలెవన్సులు యివ్వడంలేదని నేరుగా యిచ్చారు.

కక్షసాధింపు వైఖరితో, స్కూలు ప్రధానోపాధ్యాయుడు ఆ విద్యార్థిని సస్పెండ్ చేస్తున్నారని స్కూలు నుండి బహిష్కరించి టి. సి. యివ్వకుండా తరగతి గదిలోనే కూర్చోబెట్టి, తరగతి గదిలోనే పోలీసు కేసు పెట్టి జిల్లాకలెక్టరు తెలియజేశారు.

విశాఖలో చిత్రకళా ప్రదర్శనం

విశాఖపట్నం, ఆగస్టు 11

స్థానిక చిత్రకళా పరిషత్ వారిచే విశాఖపట్నంలో దసరా పండుగలో తృతీయ వార్షిక చిత్రకళా ప్రదర్శన జరుపబడును. చిత్రకారులు తమకు చిత్రాలను పంపదలచిన 23వ తేదీలోగా కన్వీనరు కె. ఎం. వి. రామారావు, చిత్రకళా పరిషత్, ఇందిరా స్క్వేర్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. 1 కి పంపి వివరాలు పొందవచ్చును.

అఖిల భారత స్థాయిలో పాల పోటీలు

అక్టోబరు 17, 18, 19 తేదీలలో

మండపేట, ఆగస్టు 18

కేంద్ర గోసంవర్ధన కౌన్సిల్ కొత్త ఢిల్లీవారి ఆధ్వర్యాన అఖిల భారత స్థాయిలో అక్టోబరు 17, 18, 19 తేదీలలో పాల పోటీలు జరుగనున్నవి. అందుకు భారత దేశంలో పోటీలు జరపవలసే కేంద్రములలో తూర్పు గోదావరిజిల్లా మండపేట ఒకటి. పోటీకి తీసుకునదే ఎంపికను అక్టోబరు 17 వ తేదీ ఉదయానికి మండపేటలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి తీసుకొని రావలెను.

అఖిల భారత స్థాయిలో ఒక్కొక్క జాతికి మొదటి బహుమతి 2000 రూ. రెండవ బహుమతి 1000 రూ. మూడవ బహుమతి 500 రూ. నాల్గవ బహుమతి 251 యివ్వబడును.

ఖమ్మంజిల్లా భద్రాచలం డివిజన్‌లో హెచ్చు కూలిరేటు

భద్రాచలం, ఆగస్టు 12

ఖమ్మంజిల్లా భద్రాచలం డివిజన్‌లో సుమారు 10 రోజులుగుండి నాట్లు ప్రారంభమయ్యాయి. గోదీదేవిపేట, భద్రాచలం, నర్సాపురం, భద్ర, తదితర ప్రాంతాలలో హెచ్చు కూలిరేట్లు పాటించడం జరిగింది. రోజుకూలి రు. 2.25 నుండి 2.00 రూ. రొట్టెలు. 1 కేసు నియ్యం అనగా రూ 3.12 పైసల వరకున్నవి. ఎకరం గుత్త పద్ధతి అయితే 40 రూ చొప్పున రేట్లు పాటించారు.

గత సంవత్సరం రు. 1.50 లు కూలి యిచ్చిన ప్రాంతాలకూడా పెంచుతూ అలాంటి యిచ్చు రు. 2.25 లు నుండి రు. 3.50 వరకు, అడ్డ నాటి కూలి రూ 3.50 నుండి 4 రూ వరకు కూలి రేట్లు పాటించడం జరిగింది.

పాలకొల్లు మిత్రబృందం వార్షిక సభ

పాలకొల్లు, ఆగస్టు 12

పాలకొల్లు, మిత్రబృందం 13 వ వార్షిక సర్వసభ్య సమావేశం ఆగస్టు 4 తేదీన జరిగింది.

ఈ సంవత్సరంలో నాటకపోటీలు జరపాలని ప్రముఖ నటి దర్శకుడు శ్రీ ఆకుర్తి సుబ్బారావును సన్మానించాలని తీర్మానం చేశారు.

తదనంతరం కార్యవర్గం ఎన్నుకొనబడింది.

నాటిక పోటీలు

నాటిక పోటీలలో పాల్గొనే వారు, దరఖాస్తు పారాలు, కార్యదర్శి మిత్రబృందం, పాలకొల్లు వద్దనుండి పొంద వచ్చును. దరఖాస్తు పారాలు సెప్టెంబరు 16 వ తేదీ లోపల పంపవలయును.

ఉపాధ్యాయులజీతాల బిల్లులో జాప్యం

నల్గొండ జిల్లాపరిషత్‌కు విజ్ఞప్తి

మిర్యాలగూడెం, ఆగస్టు 12

నల్గొండజిల్లా పరిషత్ ఆధీనంలో వున్న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల జీతాల బిల్లులలో జాప్యం జరుగుతున్నందున తగిన దర్యాప్తు తీసుకోవలసిందిగా నల్గొండ జిల్లా పరిషత్ తగిన దర్యాప్తు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. సుబ్బారావు ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా పేర్కొన్నారు: ఉపాధ్యాయులు జీతాలను నెలలో తమ యిష్టం వచ్చిన రోజున యిస్తున్నారు. గొర్రెకోత జీతాలలో బారలు పడుతున్న ఉపాధ్యాయులు జీతాలు సకాలంలో అందకపోవటంతో వారి పరిస్థితి మూగిగే నక్కపై జాలిపడుతూ తంగేడుపట్టినట్టుంది.

అలాగే మిర్యాలగూడెం సమితి పాఠశాలలో కంటింజెన్సీ యిచ్చుటకు కారణంగా సందర్భాలు జీతాలు లేక అనేక యిబ్బందులు పడవలసొస్తున్నది. ఈ అంశం పై ఆడిట్ అను నెపంతో జరుగుతున్నది.

ఈ పై ఆడిట్ ఎదురికి ఉపాధ్యాయ సంఘం తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచినప్పటికీ, అదే ఎదురికొనగాగించుట కోడసియం గావున్నది. కనుక ప్రతినెలా ఒకటవ తారీఖు జీతాలు అందునట్లుగా మిర్యాలగూడెం సమితి పాఠశాలలో కంటింజెన్సీ పెండనే యిచ్చుంద వలసిందిగా నల్గొండ జిల్లా పరిషత్ వారు తగిన దర్యాప్తు గైకొనవలెనని విజ్ఞప్తి చేశారు.

సభలు-సమావేశాలు

తెనాలి, రేపల్లెతాలూకాల గ్రామోద్యోగుల సమావేశ ఆగస్టు 15 వ తేదీన తెనాలి శ్రీకాకుళాను శంకరరావు దర్యశత్వంలో జరుగుతుంది.

శ్రీ కాకినాడజిల్లా గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం ఆగస్టు 17 వ తేదీన పిఠాపురంలో ట్రాపెల్సు బంగ్లాలో జరుగును. ఇతర విజ్ఞానక సంస్థలవారుకూడా ఆసభకు ఒక్కొక్క ప్రతినిధి వంతున పంపవచ్చునని వేడేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతుమ నాగభూషణం, శ్రీకాకినాడజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ కె. పార్థసారథి తెలియ చేస్తున్నారు.

సవరణ

ఆగస్టు 3 వ తేది విశాలాంధ్ర రెండవ పేజీ కాలం ఆరులో మంగళగిరి హైస్కూలు హెడ్మాష్టరు తొలగింపు అను వార్తలో, హెడ్మాష్టరు పిలాలో పేసినట్లు పత్రికటించాము. ఎవరిం డగా ఆ వార్త నిజం కాదని తెలిసింది. పొరపాటుకు విచారిస్తున్నాం.

(వి. సం)

శ్రీ తోట అప్పారావు మృతికి సంతాపం

రాజమండ్రి తాలూకా కాతేరులో

రాజమండ్రి, ఆగస్టు 11

ప్రముఖజాతీయవాది శ్రీ తోట అప్పారావు పక్షవాతంచే ఆగస్టు 3 వ కన్నుమూశారు. ఆ సందర్భంగా తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రితాలూకా కాతేరులో ఒక సంతాపసభ జరిగింది. ఈ సభకు కాతేరు చేనేతసొసైటీ అధ్యక్షులు శ్రీ చింతా బ్రాహ్మడు అధ్యక్షత వహించారు. ఆ సభలో శ్రీ పడాల రామారావు మాట్లాడుతూ శ్రీ అప్పారావు మూడుతరాల నమాజం పుట్టిన ఒక మహాపురుషుడు అన్నారు. శ్రీ అప్పారావుగారు యింకా పడవలసిన ప్రముఖులు మాట్లాడారు.

సభలు-సమావేశాలు

తెనాలి, రేపల్లెతాలూకాల గ్రామోద్యోగుల సమావేశ ఆగస్టు 15 వ తేదీన తెనాలి శ్రీకాకినాడను శంకరరావు దర్యశత్వంలో జరుగుతుంది.

శ్రీ కాకినాడజిల్లా గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం ఆగస్టు 17 వ తేదీన పిఠాపురంలో ట్రాపెల్సు బంగ్లాలో జరుగును. ఇతర విజ్ఞానక సంస్థలవారుకూడా ఆసభకు ఒక్కొక్క ప్రతినిధి వంతున పంపవచ్చునని వేడేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతుమ నాగభూషణం, శ్రీకాకినాడజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ కె. పార్థసారథి తెలియ చేస్తున్నారు.

డ్రగ్ ట్రేడ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ ఎన్నిక

విజయవాడ,

వేలిముద్రల బ్యూరో డైరెక్టరు అభిప్రాయం

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ పూర్తి

(విశాలాంధ్ర విలేకరి)

మచిలీపట్నం, ఆగస్టు 12

కంచికచర్ల పోలీస్టేషన్ రైటరు కోటేశ్వరరావుపై రికార్డుచేసిన స్టేటుమెంటుపైన ఉన్న వేలిముద్ర రేఖలు స్పష్టంగా లేనందున మరణ వాఙ్మూలంపై నున్న వేలిముద్రతో పోల్చడానికి తగినదిగా లేదని నేరిక్కడ సెషన్సు కోర్టులో ప్రభుత్వ వేలిముద్రల బ్యూరో డైరెక్టరు శ్రీ యస్. ఆర్. మెహతా తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

కంచికచర్ల కేసు విచారణ 12 రోజులుగా సాగుతున్నది.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ అప్పారావు సాక్ష్యం ఆగస్టు 9వ తేదీన కొంతవరకు మాత్రమేపూర్తయింది. నేడు తిరిగి ప్రారంభమైంది.

వేలి ముద్రల నిపుణుని వద్దనుంచి వచ్చిన నీటు నేనే కవరును ప్రాసిక్యూషన్ వారు జడ్జీగారికి అందజేశారు.

మొదటి ఐదుగు ముద్దాయిల తరపు న్యాయవాది క్రాస్ పరీక్షకు సమాధానమిస్తూ నేను ఫిబ్రవరి 24 వ తేదీన నందిగామ కోర్టులో ఉండగా యస్. ఐ. ఆర్. కాపీ నాకు ఒక కానిస్టేబుల్ ద్వారా అందింది, నందిగాము మేజిస్ట్రీటుగారికి తపాలా ద్వారా పంపించాను అని అన్నాడు.

ఫిబ్రవరి 25 వ తేదీ ఆదివారం కావడంవలన పోస్టల్ డెలివరీలేదు. 26 వ తేదీ మధ్య 9వ రాత్రి రోజున పోస్టల్ డెలివరీ ఉన్నది లేనిది నాకు తెలియదు అని చెప్పాడు.

యస్. ఐ. ఆర్. మూలాన్ని నేను చూడలేదు. 162 స్టేటుమెంటును రికార్డుచేయలేదు. యస్. ఐ. ఆర్. కు మెమోలోని విషయానికి సరస్పర విరుద్ధం ఉన్నదని శంకేసు పెపర్స్ కోర్టుకు వచ్చిన తరువాతనే విన్నాను. యస్. ఐ. ఆర్. ను మొదట ప్రత్యక్ష సాక్షి శ్రీ మస్తాన్ నుంచి రికార్డుచేసిన స్టేటుమెంటుకు లేదావున్నది. మొదటిసాక్షి మస్తాన్ నిదారించిన తరువాతనే కిరసనాయిలుపోసి కోటేశును తగలబెట్టినట్లు తెలిసిందిఅని తెలిపాడు.

శ్రీ గద్దె వీరనాగయ్య స్టేటుమెంటు రికార్డు చేయలేదు. 25 వ తేదీన అయనను జరిగిన ఘటన విషయమై అడిగాను అని అన్నాడు.

"మీకు, స్టేషన్ రైటరు, వీరనాగయ్య కలిసి ఒక్క జరిగి మొదటి ఇద్దరు ముద్దాయిలను ఈ కేసులో ఇరికించారా" అని న్యాయవాది ప్రశ్నించగా లేదని సాక్షి సమాధానమిచ్చాడు.

వీరనాగయ్య పుగాకు వ్యాపారస్థ దగ్గర రికార్డు చేసిన కూలీ స్టేటుమెంట్లలో అన్నింటిలోనూ శ్రీరాము మొదలుకొని చిత్తగించవలెనని అన్నంతవరకు ఒకే విధంగా ఉన్నాయని న్యాయవాది తెలుపగా వాళ్ళు చెప్పినట్లే స్టేటుమెంటు రికార్డు చేశానని పబ్లిక్ ప్రాసిక్యూటరు అన్నాడు.

3 వ ముద్దాయి తరపు న్యాయ వాది క్రాస్ పరీక్షకు సమాధానమిస్తూ, ముద్దాయి లందరిలోకి 3 వ ముద్దాయి పేదవాడని, అతను ఎలా జీవనం చేసేదీ నాకు తెలియదని చెప్పాడు.

కమ్మ, కాపులమధ్య పార్టీలు లేవు, 3వ ముద్దాయికి, 2వ ప్రత్యక్ష సాక్షి అయిన పుల్లయ్యకు మధ్య విరోధమున్ను విషయం నాకు తెలియదు. ఇతనిని కోమాటులో అరెస్టుచేసినట్లు రికార్డు యేమీ లేదు అని తెలిపాడు.

నేరం జరిగిన రోజున వందిరి దగ్గర ఎవరెవరున్నది తెలుసుకొనడానికి వీరనాగయ్య వద్ద నుంచి హాజరుబుకు స్వాధీనం చేసుకున్నాను. పైర్ మెన్ జాన్‌నుంచి స్టేటుమెంటు రికార్డు చేయలేదు అని 4, 5, 6 ముద్దాయిల తరపు న్యాయవాది క్రాస్ పరీక్షకు సమాధానమిస్తూ అన్నాడు.

విజయవాడ అస్పత్రిలో కోటేశును యే డాక్టరు చేర్చివున్నారో నాకు తెలియదు. నందిగాము అస్పత్రి డాక్టరును మ్యూటేషన్ తేదీన విచారించాను. మరణవాఙ్మూలం కాపీ మార్చి 20 వ తేదీన నాకు అందింది. మరణ వాఙ్మూలం పత్రానికి యే తేదీన దరఖాస్తు చేసినది రికార్డు రూపేణా దాఖలా లేదు అని అన్నాడు.

మార్చి 28 వ తేదీన నందిగాము మేజిస్ట్రేటు కోర్టులో ఫ్రాక్షిటు దాఖలుచేశాను. 7 వ ముద్దాయి ఎక్కడ అరెస్టయినదీ నాకు స్వయంగా తెలియదు.

3, 4, 5, 6, ముద్దాయిలు అక్కడ ఉన్నట్లు మొక్కపాటి లక్ష్మీనారాయణ యిచ్చిన స్టేటుమెంటులో చెప్పలేదుగదా అని 7 వ ముద్దాయితరపు న్యాయవాది ప్రశ్నించగా పై ముద్దాయి లున్నట్లు చెప్పినా, నమోదాయలేదు అని పబ్లిక్ ప్రాసిక్యూటరు తెలిపాడు.

వేలిముద్రల బ్యూరో డైరెక్టరు అభిప్రాయం

కంచికచర్ల స్టేషను రైటరు రికార్డుచేసిన స్టేటుమెంటుపైనున్న వేలిముద్రపై రేఖలు స్పష్టంగా లేవు. అందువలన మేజిస్ట్రేటు రికార్డుమరణవాఙ్మూలంపైనున్నవేలిముద్రతో ఆవేలిముద్రను పోల్చడానికివీలులేదని ఆంధ్ర ప్రదేశ్ వేలిముద్రల బ్యూరో (సి. ఐ. డి.) డైరెక్టరు శ్రీ యస్. ఆర్. మెహతా నేడు తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా కోర్టుకు పంపించారు.

కోర్టులో కూడ పై అభిప్రాయాన్నివ్యక్తం చేశారు.

పెద్ద, పెద్ద శాస్త్రీయ పరికరాలను కోర్టుకు తీసుకురావడం సాధ్యపడదు గనుక అందుచేత మూలపత్రాలను పంపించవలసిందిగా కోరానని, ఆ పత్రాలు అందిన వెంటనే పొరబాటు తీయించి తదనంతరం పరిశీలించగా పై అభిప్రాయం వచ్చిందని శ్రీ మెహతా చెప్పారు.

అనేక రకాలైన శాస్త్రీయ పరికరాలద్వారా ఈ వేలి ముద్రలను పరీక్షించానని ఆయన అన్నాడు.

ముద్దాయిల తరపు న్యాయవాది శ్రీ కె. విరభద్రరావు క్రాస్ పరీక్ష చేశాడు.

వేలిముద్రల బ్యూరో డైరెక్టరు శ్రీ యస్. ఆర్. మెహతా చికాగోలోని అప్లయిడ్ సైన్సెస్ సంస్థలో వేలిముద్రలకు సంబంధించి డిప్లొమా పొందారు.

పార్లమెంటు ముందు 32 మంది హరిజనుల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 12

తమ యిబ్బందులు తెలుపుకోవడానికి పార్లమెంటు భవనానికి వెడుతున్న 32 మంది రాజస్థాన్ హరిజనులను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

విపేభజన దిక్కరించారన్న ఆరోపణతో వీరిని అరెస్టు చేశారు. రాజస్థాన్‌లోని హరిజనుల కోర్కెలు అంగీకరించాలని వారి యిబ్బందులు తీర్చాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు.

శాస్త్రీయ కృషిలో ఆసియా దేశాల మధ్య విస్తృత సహకారావశ్యకత

కాస్టాసియా సభలో పలుదేశాల ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12

"విజ్ఞానం, అల్పసంఖ్యాకులకు మాత్రమే అనుభవితం కారాదని, అభివృద్ధి ధ్యేయంగాసాగే శాస్త్రీయ కృషిలో అంతర్ ఆసియా దేశాల సహకారం మరింతగా విస్తృతీకరించాలని" ఇక్కడ యునెస్కో ఆధ్వర్యంలో జరుగుతున్న కాస్టాసియా, సమావేశంలో వివిధ దేశాల ప్రతినిధుల ప్రసంగాలలో ఏకాభిప్రాయం ప్రకటింపబడింది.

మంత్రి వర్గస్థాయి తర్పణం క్రోడీకరిస్తూ యునెస్కో డైరెక్టర్ జనరల్ డాక్టర్ రెనెమ్యూహా "విజ్ఞానాన్ని లోతుగా పాతుకొన జేయాలనీ, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలలోకి తీసుకొని పోవాలని ఆసియా రాజ్యాలు నిర్ణయించడం ప్రాథమికంగా ప్రధానమైనవి అంగీకారం" అని అన్నాడు.

28 దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఈ మహాసభలో ఆర్థిక అభివృద్ధికి పైన్సు మాత్రమే దాన్నుకాలపడం భవ్యంకాదని అభిప్రాయం వక్తీకరించబడింది. ప్రభుత్వాలప్రణాళికలో శాస్త్రీయ దృక్పథం నాటుకుపోయేటట్లుగా విజ్ఞానాన్ని ప్రవేశపెడుతూ అభివృద్ధిని సాధించాలి.

ఈ విషయం సాంఘిక తదితర సమస్యలకు కూడా సంబంధించినదని అందులో తమ సంస్థ సాధించలేని లోన్ని ఉన్నాయని ఆయన తెలిపాడు.

ప్రజల పేదరికం మాత్రమే విజ్ఞానాన్ని రూపొందించాలి, వైజ్ఞానిక విద్య బహుళ ప్రచార సాధనంగా ఉండాలి, ఒకదేశం వైజ్ఞానిక విధానాలు ఆ దేశం అభివృద్ధికి వినియోగార్హమైన రూపాలలో ఉండాలి అని కూడా ఈ మహాసభలో అంగీకరించబడిందని ఆయన చెప్పాడు.

యునెస్కో కార్యక్రమాలపై జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యల దృష్ట్యా విస్తరించవలసిందని పెక్కుమంది ప్రతినిధులు సూచించారు.

నేపాల్ డిమాండ్లను ప్రస్తావిస్తూ అంతర్జాతీయ సహాయక సంస్థల విధులను బాగా వెనుకబడ్డ దేశాలకు చేరాలుండడంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలసుకుందని మాహాత్మ్యా చెప్పాడు.

ప్రాంతీయ ప్రత్యేక వనరులను అభివృద్ధి పర్చే విషయమై అధ్యయనానికి సమితి ప్రాజెక్టుల ఏర్పాటు ప్రతిపాదనకు ఆయన హర్షించారు.

ప్రాంతీయ సమావేశ కేంద్రాలు అంతర్జాతీయ స్థాయిలో పనిచేయాలని ఉంటాయని అంగీకరించారు. ఇలాంటి వక్తలాన్ని వచ్చేఆర్థిక సంవత్సరంలో యునెస్కో చేపట్టగలదని చెప్పాడు.

మేనాపుల పలనలను ప్రస్తావిస్తూ ఇది చాలా క్లిష్టమైనదనీ ఈ సమస్యపై మహాసభ లోతుగా పరిశీలించాలని అన్నాడు.

నేపాల్ ప్రతిపాదన

ఆసియాదేశాలు తమ తమ ఆర్థిక వనరులను ఒకచోట చేర్చుకొన్న అన్ని ఆసియా దేశాల ప్రయోజనాల కొరకు వినియోగించుకోవాలని నేపాల్ విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రద్యుమ్నశాస్త్రి ప్రతిపాదించారు. నేపాల్‌వంటి అభివృద్ధి గావాల్సిన్న దేశాలపట్ల యునెస్కో వంటి బహుళ సంస్థలు హెచ్చు శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.

తమ దేశం అభివృద్ధి విషయంలో ఇంకా ప్రాథమిక స్థాయిలో వున్నదన్నారు.

సింగపూరు ప్రతిపాదన

సింగపూర్ ప్రతినిధివర్గ నాయకులు డాక్టర్ జోసిన్‌పై ప్రధానంగా మేధావుల వలసల విషయం చర్చించారు.

పల్లెలనుండి పట్టణాలకు, అనేయాదేశాలు నుండి విదేశాలకు వలసలు తరలిపోవడం వల్ల ఆర్థిక సాంఘికాభివృద్ధి పతకాలు అవుతుంటున్నవన్నారు.

అభివృద్ధిపై విజ్ఞానం సాంకేతికాల వినియోగం కాలేజీలలోగాని విశ్వవిద్యాలయాలలో గాని శిక్షణ ఇవ్వబానికి మాత్రమే సంబంధించినది గాదని ఆయన అన్నారు.

నెదర్లాండ్ ప్రతిపాదన

నెదర్లాండ్ ప్రతినిధివర్గ నాయకుడు వాన్ గోర్కమ్ ప్రసంగిస్తూ వర్తమాన దేశాలలో పరిశ్రమలో రివెర్సల్‌సంభవించిందని అన్నారు. ఈ అవరోధాన్ని దాటడంకోసం ఆయన ఒక విధానాన్ని సూచిస్తూ వంసన్నదేశాలు నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని దక్షతగా లైసెన్సులతో దిగుమతి చేసుకోవచ్చునన్నారు. అయితే ఈ విదేశీ లైసెన్సులతో తయారైన వస్తువులపై మాత్రమే ఆధారపడరాదనీ ఆయన హెచ్చరించారు. వర్తమానదేశాలు తమ తమ వైజ్ఞానిక స్థాయిని వెంటనే పెంపొందించుకోవాలన్నారు.

ఫిలిప్పైన్ ప్రతినిధి డాక్టర్ జూన్ సాల్వేరా ప్రసంగిస్తూ ఆసియాదేశాలు సమానంగా ఆర్థికాభివృద్ధి విషయమై అత్యవసర సమస్యలపై హెచ్చుశ్రద్ధ చూపాలనీ, విజ్ఞాన శాస్త్రాలను అధ్యయనం చేయడంకన్న ఇవి అవసరమనీ అన్నారు.

అన్ని స్థాయిల విద్యలోను విజ్ఞానశాస్త్రాల విద్య యొక్క అవశ్యకత వర్తమాన దేశాలకు హెచ్చుగా ఉన్నదన్నారు.

ఫిలిప్పైన్స్‌లో దేశార్థిక వ్యవస్థ పరిమితమైయుండినందున విజ్ఞానాన్ని అభివృద్ధి పరిచి పనిలోనికి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు జరిపిన కారణంగా ఈ అరెస్టులు జరిగాయి.

భారత పాకిస్తాన్ల ఏకీకరణ

వాజ్‌పాయి ఉవాచ

హైదరాబాద్, ఆగస్టు 12

పాకిస్తాన్ భారతీయులను ప్రేమతో నెమ్మదిగా ఒప్పించి ఏకీకృతం గావించాలన్నదే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని, జనసంఘ్ అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయి నేడిక్కడ ప్రకటించారు.

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ విడగొట్టి విడటం మూలంగా ఈ రెండు దేశాలు ఏమీ మంచిని పొందలేదనీ, ఆ విషయం గుర్తించాక తిరిగి ఒకటి కావాలని కోరుకోవడంలో తప్పేమిటనీ ఆయన అన్నారు.

సోవియట్ ఆయుధ సరఫరా హామీ సంబంధం పాకిస్తాన్ రేడియో, పత్రికలకు కోపం పెచ్చిందన్నారు.

బొగ్గుగని యజమానుల తీవ్ర జాప్యం

వేతనసంఘ సిఫార్సుల అమలులో

న్యూఢిల్లీ, ఆగస్టు 12

బొగ్గుగని కార్మికుల వేతనాల సంఘ సిఫార్సులు అమలుచేయడంలో ఆలస్యం జరిగిన కారణాలని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కైలుక్లాల్‌హాతీ నేడిక్కడ తెలియజేశారు.

బొగ్గుకార్మికుల వేతనసంఘ సిఫార్సులు అమలు పురోగతి పరిశీలించడానికి నేడిక్కడ జరిగిన కాలీస్ యజమానుల కార్మికుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన యీ కార్మికులోని యితర బడుగులకు యజమానులు మోసపుచ్చుకు కార్మికుల వేతనాలు యోగ్యమైన వెంటనే అదేవిధంగా పెంచగూడదని ఆయన మరో ప్రశ్న చేశారు.

కార్మికులు యజమానులమధ్య ఐక్యంగా కర్చులు జరగాలని యజమానులు తెలిపారు. వేతనసంఘ సిఫార్సుల అమలులో కొన్ని ఇబ్బందులు వాటి తెలియచేశారు. తమ యిబ్బందులు తెలియచేయడానికి బదులు మాసాలు వ్యవధి యివ్వాలని కోరారు.

ఇప్పటికే యజమానులు చాలా వ్యవధి తీసుకున్నారనీ, వేతనసంఘ సిఫార్సులు అమలు పరచడంలేని ఆలస్యం అన్నప్పుడేందని కార్మిక ప్రతినిధులు తెలిపారు.

బర్మాలో వరదలు

రంగూన్, ఆగస్టు 12

బర్మాలో వరదల మూలంగా రెండులక్షల ఎకరాల పంట నిద్దంగాలున్ను పోలాలుమునిగి పోయాయని రంగూన్ వేగిన వార్తలు తెలుపుతున్నాయి.

20 పట్టణాలలోను, 200 గ్రామాలలోను వరదలు విలయతాండవం గావిస్తున్నాయి.

38 వేల మంది ప్రజలు సురక్షిత ప్రదేశాలకు కొనిపోబడ్డారని వార్తా ప్రకటనలు తెలియజేస్తున్నాయి.

48 మంది కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

రామ్‌నాడ్ జిల్లాలో

మదురై, ఆగస్టు 12

రామ్‌నాడ్ జిల్లాలో శివగంగ సమీపంలో కలియర్ కోయిల్ వద్దవున్న కాళ్ళరల్ మిల్లువద్దనున్న పికెటింగ్ చేసిన 42 నుండి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

తొలగింపబడిన కొందరు కార్మికులను తిరిగి పనిలోనికి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శనలు జరిపిన కారణంగా ఈ అరెస్టులు జరిగాయి.

మందుల పరిశ్రమపై విదేశీ గుత్త సంస్థల కబంధ హస్తాలు

పేటెంట్ చట్టం సవరణబిల్లుపై చర్చలో లోక్‌సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 12

పేటెంట్లపై సమగ్ర చట్టాన్ని చెయ్యడంలో జాప్యం చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో పలువురు ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

మందుల పరిశ్రమలో విదేశీ గుత్తపెట్టుబడిదారుల కబంధ హస్తాల నుండి దేశాన్ని విముక్తిచేయకపోతే సామాన్య మానవుడు తన మందులకు అధిక ధరలు చెల్లించవలసివుంటుందని హెచ్చరించారు.

ఇండియన్ పేటెంట్ డిజైన్స్ (సవరణ) ఆర్డినెన్స్ 1968 తిరస్కరిస్తూ స్వతంత్రపార్టీ సభ్యుడు దండేకర్, పెట్టిన తీర్మానంపైన, పై ఆర్డినెన్స్ స్థానే బిల్లు తీసుకరావడానికి పరిశ్రమల మంత్రి పశుపతి ఆరీ అహ్మద్ పెట్టిన తీర్మానంపైన పేటెంట్ బిల్లును జాయింట్ పెండింగ్ కమిటీకి పంపించాలన్న తీర్మానం పైన సభలో నేడు చర్చ జరిగింది.

మందుల పరిశ్రమలో విదేశీ గుత్త పెట్టుబడి కబంధ హస్తాలనుండి దేశాన్ని విముక్తి చెయ్యకపోతే సామాన్య మానవుడు తనమందులకు విపరీతమైన ధరలు చెల్లించవలసివుంటుందని సదువుడు హెచ్చరించాడు.

యస్. యస్ ఏ. సభ్యుడు యస్. యం. జోషీ ప్రసంగిస్తూ పేటెంటు చట్టం వల్ల విదేశస్థులు కోట్ల రూపాయలు తరలించుకపోతున్నారనీ యిది ఒక రకమైన సామ్రాజ్యవాదమేనని అన్నాడు.

తెన్నేటి సూచన

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ యెవరి పేటెంట్ హక్కులైనా తీసుకోవాలని ప్రభుత్వం వాంఛిస్తే అలాంటివారి అన్నేవణలను, కొత్త ప్రయోగాలను సక్త పరిహారం చెల్లించడానికి ప్రభుత్వంతో సరహా సంహాన్ని యేర్పాటు చేయాలని అన్నారు.

బొగ్గుగని యజమానుల తీవ్ర జాప్యం

వేతనసంఘ సిఫార్సుల అమలులో

న్యూఢిల్లీ, ఆగస్టు 12

బొగ్గుగని కార్మికుల వేతనాల సంఘ సిఫార్సులు అమలు పురోగతి పరిశీలించడానికి నేడిక్కడ జరిగిన కాలీస్ యజమానుల కార్మికుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన యీ కార్మికులోని యితర బడుగులకు యజమానులు మోసపుచ్చుకు కార్మికుల వేతనాలు యోగ్యమైన వెంటనే అదేవిధంగా పెంచగూడదని ఆయన మరో ప్రశ్న చేశారు.

కార్మికులు యజమానులమధ్య ఐక్యంగా కర్చులు జరగాలని యజమానులు తెలిపారు. వేతనసంఘ సిఫార్సుల అమలులో కొన్ని ఇబ్బందులు వాటి తెలియచేశారు. తమ యిబ్బందులు తెలియచేయడానికి బదులు మాసాలు వ్యవధి యివ్వాలని కోరారు.

ఇప్పటికే యజమానులు చాలా వ్యవధి తీసుకున్నారనీ, వేతనసంఘ సిఫార్సులు అమలు పరచడంలేని ఆలస్యం అన్నప్పుడేందని కార్మిక ప్రతినిధులు తెలిపారు.

జపాన్‌లో కమ్యూనిస్టులపై దాడి

జకార్తా, ఆగస్టు 12

జకార్తా పైకి పాలకులు కమ్యూనిస్టులనే పేరిట తమ ప్రత్యర్థుల నేడు కొనసాగిస్తున్నారు.

తూర్పు జావా తీర ప్రాంతంలో 300 మంది కమ్యూనిస్టు అనుమానితుల్ని యీ మధ్య అరెస్టుచేశామనీ, అక్కడివారి రహస్య స్థావరాలనూ, కొన్ని ఆయుధాలను కనుగొన్నామని ఆ మండలంపైన్యాధిపతి ఒకరుడు నిన్నటిరోజు ప్రకటించాడు.

వర్షిమ జావాలోకూడా కమ్యూనిస్టులతో సంబంధాలు కలవారనే అనుమానంతో బలుగురు వైద్యకాధికారులనుకూడా ప్రభుత్వం అరెస్టుచేయించింది.

యు. పి. లో శాంతి భద్రతలు మృగ్యం

లక్నో, ఆగస్టు 12

అధ్యక్షులు పాలన కింద ఉత్తర ప్రదేశ్ శాంతిభద్రతల స్థితి క్షీణిస్తున్నదని, భారతీయ క్రాంతిదళ్, భారత కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ పార్టీల ముఖ్య నాయకులు నేడొక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో ప్రాణాలకు, ఆస్తికి రక్షణ లేకుండాపోయిందని వారన్నారు. రాష్ట్రంలో జరిగిన పోలీసు అత్యాచారాల సంఘటనలను అందులో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడివల్ల రాష్ట్రంలో సంయుక్త విధాయక్‌దళ్ ప్రవేశపెట్టిన మంచి పనులను గవర్నర్ తిరుగదోడు కోవాలని వారు పేర్కొన్నారు.

ఢిల్లీ కోర్టులో స్మిత్ పుస్తకంపై పరువునష్టం దావా

విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ఏ. ఐ. ఏ. ఏజంటు జాన్ స్మిత్ అధ్యక్షతన ప్రచురించిన ఢిల్లీ సీక్రెట్స్ ఎక్సిస్టింగ్ హౌస్ ప్రచురణ కర్త, ముద్రాపకులైన శ్రీ డి. ఏ. ఏన్నాపై మాజీ బ్రిగేడియర్ శ్రీ ఇ. టి. పేన్ అనే అతడు దాఖలుచేసిన నష్టపరిహారం దావా విచారణను ఢిల్లీ మేజిస్ట్రీటు కోర్టు యీ రోజు వాయిదా వేసింది.

జాన్ స్మిత్ దస్తూరి నమూనాలు దాఖలు చేయవలసిందిగా కోర్టువారు ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని కోరారు.

జాన్ స్మిత్ కొంతకాలం ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో పనిచేశాడు. అమెరికా గూఢచారి శాఖలో తన అనుభవాలను పొందుపరచిన తన పుస్తకంలో స్మిత్, శ్రీ ఇ.టి. పేన్‌కు అమెరికాగూఢచారి శాఖతో సంబంధాలుండేవని రాశాడు.

కేరళకు పంపే బియ్యంపై విపరీత లాభాలు

కేంద్రంపై రాష్ట్ర మంత్రి విమర్శ

క్విలన్, ఆగస్టు 13

ఇతర రాష్ట్రాలనుండి తక్కువ ధరకు బియ్యంకొని కేరళకు ఎక్కువ ధరకు అమ్మడంద్వారా కేంద్రంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వం విపరీతమైన లాభాలు ఆర్జిస్తున్నట్లు కేరళ రెవెన్యూ మంత్రి శ్రీమతి గౌరీఅమ్మ విమర్శించారు.

బియ్యం సంపదన ప్రభుత్వం బియ్యం ధరను పెంచినదని నెత్తిన నోరు పెట్టుకొని గోలపెట్టున్న రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ యీ విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని గూర్చి వల్లెత్తుటాలు ఆనరని ఆమె పేర్కొన్నారు.

బియ్యంసంపదన సమన్వయ కమిటీ జిల్లా సంఘ అధ్యక్షులు జరిగిన జిహారంగనరతో ప్రసంగిస్తూ కేంద్రం యిచ్చే సబ్సిడీ ఉపసంహరించుకోవడంవల్ల బియ్యంధర పెంచవలసి వచ్చిందని శ్రీమతి గౌరి చెప్పారు.

జపాన్‌లో కమ్యూనిస్టులపై దాడి

జకార్తా, ఆగస్టు 12

జకార్తా పైకి పాలకులు కమ్యూనిస్టులనే పేరిట తమ ప్రత్యర్థుల నేడు కొనసాగిస్తున్నారు.

తూర్పు జావా తీర ప్రాంతంలో 300 మంది కమ్యూనిస్టు అనుమానితుల్ని యీ మధ్య అరెస్టుచేశామనీ, అక్కడివారి రహస్య స్థావరాలనూ, కొన్ని ఆయుధాలను కనుగొన్నామని ఆ మండలంపైన్యాధిపతి ఒకరుడు నిన్నటిరోజు ప్రకటించాడు.

వర్షిమ జావాలోకూడా కమ్యూనిస్టులతో సంబంధాలు కలవారనే అనుమానంతో బలుగురు వైద్యకాధికారులనుకూడా ప్రభుత్వం అరెస్టుచేయించింది.

15 రోజుల వరదలలో రు. 30 కోట్లు నష్టం

పార్లమెంటులో డాక్టర్ రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

గత 15 రోజులుగా దేశంలో వివిధ రాష్ట్రాలలో సంభవించిన వరదల మూలంగా 30 కోట్ల రూపాయిల నష్టం ఏర్పడిందని నేటి పార్లమెంటులో ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె. యల్. రావు తెలియపరిచారు. ఇందులో పంట నష్టమే 22 కోట్లు.

ఉభయసభల ముందు ప్రవేశపెట్టబడిన ప్రకటనలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

గుజరాత్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్‌లలో కొన్ని భాగాలలో వరదలు విపరీతంగా ఉన్నాయనీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్‌లలో వరదలు మధ్య రకంగా ఉన్నాయనీ అస్సాం, కేరళ, కేంద్ర పాలిత ప్రాంతాలు మణిపుర, త్రిపుర, ఢిల్లీలో పరిస్థితి మెరుగుపడిందనీ, డాక్టర్ రావు తెలియపరిచారు.

12 హెక్టార్ల పంట సిద్ధంగా ఉన్న పొలాలలోనూ 40 లక్షల హెక్టార్ల ప్రాంతం దెబ్బతిందనీ 80 వేల గృహాలు నేలమట్టం కాగా 80 లక్షల మంది ప్రజలు వరదల బారినపడ్డారని గురువారాన్ని తెలిపారు.

వరదల పరిస్థితి పై జూలై 29 న మంత్రి మొదటి ప్రకటన గావించారు. ఇది రెండవ ప్రకటన దేశానికి అవసరమైన వరద నిరోధక పనులలో దాదాపు నాలుగవ వంతు ఇప్పటికే పూర్తిచేయడం జరిగినదని ఆయన అన్నారు.

కేరళలో రు. 3 కోట్ల 60 లక్షల పంట నష్టం ఏర్పడింది.

3 గంటలపాటు జరిగిన తర్పులో కర్పించడం యసుంటూ డాక్టర్ రావు వివరించారు.

గుజరాత్‌లో వరదల విషయమై తగినంత ముందుగా హెచ్చరిక చేయడం సాధ్యపడలేదని మృతుల సంఖ్యను తాను చెప్పలేనని ఆయన అన్నారు.

వరదబాధితులకు సహాయం

ప్రధాని హామీ

దేశంలో ఏ భాగంలో సంభవించినవరద ప్రమాదాలైనా నష్టపోయినవారికి కేంద్రం సహాయం చేయగలదని ప్రధాని శ్రీమతి గాంధి నేడు లోక్‌సభలో హామీయిచ్చారు.

వరద పరిస్థితిపై శ్రీ శ్రీధరన్ కేరళ (ఎస్. ఎస్. పి) ప్రారంభించిన తర్పులో కర్పించబడుతూ ఆమెపై హామీగావించారు.

వరద బీభత్స ప్రాంతాలను ప్రధాని దర్శించలేదని, కేరళ వరదబాధితులకు కేంద్రం తగిన సహాయం గావించలేదని ఆయన విమర్శించారు.

అఖిల భారత వరదబాధితులకు సహాయ, పునరావాస నిధిని ఏర్పరచడాన్ని శ్రీ రంగా నూతనను ప్రధాని ఆమోదించాడు.

బ్లాక్ బిల్లు ఉపసంహరణకు డిమాండ్

పాత్రికేయ సంఘం కార్యవర్గ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 12

రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న ప్రత్యేకాధికారం ప్రెస్ బిలును ఉపసంహరించుకోవలసిందిగా విన్న యిక్కడ సమావేశమయిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం కోరింది. ప్రభుత్వం చేయదలచిన బిల్లు అనుచితమూ, అనవసరమూ నని కార్యవర్గం అభిప్రాయపడింది.

రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న బిల్లు వల్ల తన తీవ్ర ప్రతికూల్యాన్ని వ్యక్తంచేస్తూ బిల్లుకు ప్రభుత్వం కారణంగా పేర్కొంటున్న మాట కల్లోలాలు రాష్ట్రంలో లేవని, ఒకవేళ మతోద్రేకాలను రెచ్చగొట్టే పత్రికలపై ప్రభుత్వం దర్యాప్తుకోరితే న్యాయమన్న దృష్టాంతంతో తీసికోవచ్చునని కార్యవర్గం అభిప్రాయపడింది.

తిమ్మారెడ్డి ఉదంతం అనంతరం, కొన్ని పత్రికలను బాధిస్తూ పెట్టిన తదుపరి ఇదువంటి చట్టాన్ని ప్రభుత్వం తేవడానికి అనేక అపమానాలకు, భయాందోళనలకు అస్కారం యిస్తున్నదని కార్యవర్గం పేర్కొన్నది. అధ్యక్షుడు పంట్లు ఇవ్వడం యివ్వకపోవడం ద్వారా పత్రికలపై ఒత్తిడి తెచ్చే తన వైఖరిని ప్రభుత్వం విడనాడాలని కోరింది. కొన్ని పత్రికలకు అధ్యక్షుడు పంటులివ్వనిస్తే జారీచేసిన ప్రభుత్వపత్రాలను ఉపసంహరించాలని కోరింది.

ప్రభుత్వం తెస్తున్న బిల్లువల్ల అనుమతిని వ్యక్తం చేయవలసిందిగా చైతన్య వంతులయిన వారికందరికీ విజ్ఞప్తి చేసింది.

యజమానుల నీతి దాహ్యమంతా వైఖరి వల్ల దేశంలోని కొన్ని పత్రికలలో దీర్ఘకాలంగా సాగుతున్న సమ్మెవల్ల కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది. పత్రికా ఉద్యోగుల వల్ల ప్రభుత్వ ఆదాయం నిలుచుతున్న విరంతరాయ వైఖరిని అందించింది.

వేజ్‌బోర్డు తర్పులలో పాల్గొన్న సిఫారసులను అమలుజరపడానికి అంగీకరించి తర్వాత యజమానులు వాగ్దానభంగం గావించడం నీతి దాహ్యమని విమర్శించింది.

వేజ్‌బోర్డు సిఫారసులను చట్టబద్ధం చేయాలని కోరింది.

ప్రజా స్వామ్య హక్కులను హరించే ప్రెస్‌బిల్లు

హైదరాబాద్, ఆగస్టు 12

కానవనరలో ప్రవేశపెట్టబడిన ప్రెస్‌బిల్లు రాజ్యాంగబద్ధ మయినప్పటికి, అది ప్రజాస్వామ్య హక్కులను హరించేదిగా వున్నది గాబట్టి దానిని ప్రజలు వ్యతిరేకించాలని ఉస్మానియా విశ

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, మరుపులకు
బి-టెక్స్ బొంబాయి.

రైతుల ఆప్తమిత్రులు



5 H.P. 1500 RPM Diesel engine

మీనన్ ఇంజన్‌లు



6 H.P. 650 RPM Crude Oil engine

మీనన్ డీసెల్ ఇంజన్లు విజయం గా రైతుల ఆప్తమిత్రులు. తమ పొలాలకు సక్కగా నీరు పెట్టడంలో ఇవి రైతులకు సహాయం చేస్తాయి. నిర్మాణంలో దృఢమైనవి, సాంకేతికంగా నిష్టమైనవి. ఇవి ఉన్న వారికి దీర్ఘకాలం, సమర్థవంతమైన సేవను పోటు పడతాయి.

5 అశ్వశక్తి ఇంజన్లు సెంట్రిఫ్యూగల్ పంపులకు నేరుగా జోడింపవచ్చు. దానిని ఎక్కడికి కావాలంటే అక్కడికి మోసుకుపోవచ్చు. 6 అశ్వశక్తి ఇంజనుతో దొరకు అదే యంత్రాన్ని కూడా నడపవచ్చు.

మీనన్ ఇంజన్లు కొన్నవారికి సాంకేతిక సలహాలు పొందే లాభమూ, అమ్మకం తరువాత సర్వీసింగు, సరళమైన దరఖాస్తు విధానాలు అవసరమైనప్పుడల్లా పొందే సౌకర్యాలు లభనంగా లభిస్తాయి.

మీనన్ డీసెల్ ఇంజన్లు ఎంత మిరప్యయంతో కూడినవంటే, అవి కార్యరంగా రైతుల ఆప్తమిత్రులుగానే ఉంటాయి.

ఆంధ్ర ప్రభుత్వం వారిచే అంగీకరించబడినది

మీనన్ & మీనన్
విక్రమనగర్ - కొల్లాపూర్ మహారాష్ట్ర స్టేట్

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ది అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ.
5 & 6, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాదు-3 (ఆంధ్ర).

HM-104 (TS)

జాతీయ బాడ్మింటన్ పోటీలు

డిసెంబర్ 28 నుండి అమృత్‌సర్‌లో

జబల్‌పూర్, ఆగస్టు 12

ఈ సంవత్సరం జాతీయ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు డిసెంబర్ 28 వ తేదీ నుండి వారం రోజులపాటు అమృతసర్‌లో జరుగుతాయి.

అదే సందర్భంలో ఆంధ్రరాష్ట్ర అంతర్ జిల్లా పోటీలు కూడా జరుగుతాయి, ఈ విషయాన్ని బాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి యస్. ఆర్. శ్రీ చాందా తెలియచేశారు.

అంతరాష్ట్రీయ పోటీలు అక్టోబరు 15 నుండి నవంబరు 21 వరకు జరుగుతాయి. ఎత్తుకు తోనల్ పోటీలు బొంబాయిల్లో తూర్పు తోనల్ పోటీలు గౌహతిలో, దక్షిణ తోనల్ పోటీలు మదురైలో, ఉత్తర తోనల్ పోటీలు జైపూర్‌లోను, నెహ్రూ మెమోరియల్ పోటీలు ఢిల్లీలోను జరుగుతాయి.

మరో మూడు ముఖ్యమైన పోటీలు మధ్యభారత పోటీలు మధ్యప్రదేశ్‌లో దక్షిణ భారత్ టోర్నమెంట్‌లు ఆంధ్రప్రదేశ్‌లోను, తూర్పు భారత పోటీలు ఒరిస్సాలోను నవంబర్ 22 వ తేదీ నుండి డిసెంబరు తేదీ వరకు జరుగుతాయి.

మరికొన్ని అంతరాష్ట్రీయ పోటీలు ఈ సంవత్సరం ఉత్తర ప్రదేశ్‌లో జరుపాలని బాడ్మింటన్ అసోసియేషన్ నిర్ణయించింది.

బర్‌దౌలీ ఫుట్‌బాల్ పోటీలు

గౌహతి, ఆగస్టు 12

నేదిక్కడ జరిగిన బర్‌దౌలీ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలో రైజింగ్ లెవన్ జట్టు 3-1 గోల్సుతో యంగ్ బూస్ క్లబ్‌ను అవలీలగా ఓడించింది. ఆట ప్రారంభంలో రైజింగ్ లెవన్ జట్టుతో ఆడిన పి. ఎ. దాసు తన ప్రావీణ్యాన్ని ఉపయోగించి హ్యాట్‌ట్రిక్‌తో రైజింగ్‌లెవన్ జట్టు గోల్సును అధికంచేసి, విజయానికి కారకుడయ్యాడు.

అంతకు మునుపు జరిగిన మరొక పోటీలో మహారాణా క్లబ్ జట్టు 5.0 గోల్సుతో యునైటెడ్ క్లబ్ జట్టును ఓడించి విజయాన్ని సాధించింది.

న్యూకోంబ్ విజయం

హరిదాసు, ఆగస్టు 12

జర్మన్ ఓపెన్ టెన్నిస్ పోటీలో నేడు ఆస్ట్రేలియాకు చెందిన జాన్ న్యూకోంబ్, దక్షిణ ఆఫ్రికా ఆటగాడు క్లిఫ్ డ్రైస్‌డెల్‌ను 6.3, 6.2, 0.4 స్కోరుతో ఓడించి సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు.

క్లిఫ్ డ్రైస్‌డెల్‌ను ఓడించేందుకు న్యూకోంబ్‌కు 1 గంట 15 నిమిషాలు పట్టింది.

క్రికెట్ పోటీలు

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్ణయం

గుంటూరు, ఆగస్టు 12

శ్రీ వై. ఆదిత్యయ్య స్మారక చిహ్నంగా జిల్లాలలో లీగ్ పోటీలు, జిల్లాల మధ్య నాక్-అవుట్ పద్ధతిని క్రికెట్ పోటీలు జరపాలని జూలై 11 వ తేదీన సమావేశమైన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించింది.

జిల్లా లీగ్ పోటీలు అక్టోబర్ 15 లోపల జిల్లాల మధ్య పోటీలు నవంబర్ 15 తారీఖులోపల పూర్తి చేయాలని నిశ్చయించారు.

మద్రాసు స్కూలు బాయిస్ పై సెప్టెంబర్ 15-17 మధ్య అడేందుకు మంచి జట్టును తయారుచేసి శిక్షణ ఇవ్వాలని కూడా నిర్ణయించారు.

ముఖ్యమంత్రి 60 వ జన్మదినోత్సవ ఆటలపోటీలు

గుంటూరు, ఆగస్టు 12

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 60 వ జన్మదినోత్సవం సందర్భంగా గుంటూరు క్రికెట్ అసోసియేషన్ క్లబ్ ఏర్పాటుచేసిన క్యాడ్బరీస్ టేబుల్ టెన్నిస్ పోటీలు ఆగస్టు 11 వ తేదీన ప్రారంభమయ్యాయి.

పోటీలను గుంటూరు పురపాలక సంఘ కార్యదర్శి శ్రీ ఠాకూర్ లాల్ ప్రారంభించారు.

పాకిస్తాన్ ఆరోపణకు భారత్ ఖండన

సైనికబలం పెంపు విషయమై

న్యూఢిల్లీ, ఆగస్టు 12

భారత్ యుద్ధ సన్నాహాలు గావిస్తున్నదన్న పాకిస్తాన్ ఆరోపణను భారత్ ప్రభుత్వం తిరస్కరించింది. భారత రక్షణ మంత్రిత్వశాఖ వెంకట ఒక ప్రకటన విడుదల చేస్తూ పాకిస్తాన్ రేడియో, పాకిస్తాన్ ఉన్నత నాయకులు గావించిన ఆరోపణలను ఖండించారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలు జరుపాలని భారత్ నిరంతరం యత్నిస్తున్నదని ప్రకటన తెలిపింది.

భారత రక్షణ శాఖపై 1600 కోట్లు హెచ్చిస్తున్నదనీ, భారత్ సైన్యం 4/5 వంతు పాకిస్తాన్ కారణే మోహరించబడిందనీ భారత యుద్ధసన్నద్ధత చైనాతో వ్యతిరేకంగానేగాదు పాక్‌కు వ్యతిరేకంగానే నని భారత ప్రజల బలం పెంపుడం ఉపకరిస్తుందనీ మహమ్మదీయులను బెదిరించేందుకే నని పాకిస్తాన్ ప్రచారంగా ఆరోపిస్తున్నది.

రక్షణశాఖ ప్రతినిధి వాటిని ఖండిస్తూ ఈ క్రింది విధంగా తెలిపారు.

పాకిస్తాన్ ప్రకటన భారత ఉపఖండంలో మత విషయకంగా ఉద్రిక్తతను కల్గిస్తూంది. భారత్‌కు చైనా క్రమాదం ఉన్నది. అదికాక భారత రక్షణ వ్యయం హెచ్చింపు పోల్చి చూస్తే అది తక్కువ మాత్రమే. పీకింగ్ నుండి పాకిస్తాన్ సైనిక బలం పంపాదించుకొంటున్నది.

పాకిస్తాన్‌కు భారత్ పైన్యంలో పగం కన్నా హెచ్చుఉన్నది. రక్షణ వ్యయంకూడా భారత్ వ్యయంలో పగంకన్నా హెచ్చు ఉన్నది. అయితే పాకిస్తాన్ భూభాగం భారత్‌లో నల్లపవంతు, జనాభా కేవ వంతు మాత్రమే అని ఆయన తెలియచ్చారు.

విశ్వ విద్యాలయ భవనానికి శంఖుస్థాపన

కాలికట్‌లో

కాలికట్, ఆగస్టు 12

ఇక్కడికి 15 మైళ్ళ దూరంలోవున్న తేంజిపాలెంలో రు. 5 కోట్ల అంచనాతో నిర్మించే కాలికట్ కొత్త విశ్వవిద్యాలయానికి నేడు కేరళ విద్యాశాఖమంత్రి శంఖుస్థాపన గావించారు.

ఈ విశ్వవిద్యాలయానికి 500 ఎకరాల స్థలం వుంది.

కేరళ రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతంలోని కాలేజీల పౌకర్యార్థం పేరే కాలికట్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం చేసింది.

ఈ విశ్వవిద్యాలయం ఆఫిలియేటెడ్ 56 కాలేజీలు కొన్ని వృత్తికళాశాలలు వుంటాయి.

హనోయ్‌చే మరో రెండు శత్రు విమానాల కూల్చివేత

హాంగ్‌కాంగ్, ఆగస్టు 13

ఉత్తర వియత్నాం విమాన విధ్వంసక పిరంగి దళాలు క్వాంగ్ దిన్ రాష్ట్రంమీద 8.8 లేదీల మధ్య అమెరికావారి మరో రెండు యస్.105 రకం విమానాలను కూల్చివేశాయి.

దేశ ఆర్థిక స్థితి ప్రోత్సాహకరంగావుందని శ్రీ మురార్జీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12

గత ఆరువారాలలో మనదేశ ఆర్థిక పరిస్థితి అభివృద్ధిచెందినట్లు వృత్తంగా కనబడుతున్నదని నేడు లోక్‌సభలో ఉప ప్రధాని శ్రీ మురార్జీ అన్నారు.

పారిశ్రామిక రంగంలో ఉత్పత్తులు ప్రోత్సాహకరంగా వున్నాయి. విద్యుచ్ఛక్తి పూర్తిస్థాయిలో వినియోగం కలదు. రబీ పంటకూడా వచ్చింది. గత సంవత్సరం కన్నా రబీపంట 40 శాతం ఎక్కువ వచ్చినట్లు తాజా నివేదికలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగంలో 1968 మొదటి మూడునెలల్లో జరిగినవుత్పత్తి 1967 లో అదేకాలంలో జరిగిన వుత్పత్తికన్నా 6.7 శాతం ఎక్కువ వుందని పరిశ్రమల శాఖ నూరి 1967 డిసెంబరులో 220 వుండగా 1968 జనవరిలో 212 కు పడిపోయిందని ఆయన అన్నారు.

బి. ఐ. సి. లో ప్రభుత్వం వాటా

న్యూఢిల్లీ, ఆగస్టు 12

బి. ఐ. సి. లోని ప్రభుత్వ వాటాలను విక్రయించే తలంపు లేదని నేడురాజ్యసభలో పరిశ్రమల మంత్రి శ్రీ బ్రహ్మానంద్ రెడ్డి అన్నారు.

ఈ కంపెనీ ఆర్థిక పరిస్థితికి గురికావుండా వుండేందుకు బి. ఐ. సి. అధికారులు ప్రభుత్వ వాటాలు అమ్మివేయాలని లేదా ప్రైవేటు వాటాలను పూర్తిగా కొనివేయాలని వలసా ఏమైనా ప్రభుత్వానికి ఇచ్చారా అని శ్రీ లోక్‌నాథ్ మిశ్రా అడిగారు. అందుకు సమాధానంగా ప్రభుత్వానికి సూచనలు వచ్చాయనీ వాటాలు విక్రయించదలచుకున్నవారి వాటాలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి చెప్పారు.

ఈ కంపెనీకి డైరెక్టర్ల బోర్డును రద్దుచేయకుండా ప్రభుత్వం అనిశ్చితి వాతావరణం కలిగివుండటం కంపెనీయొక్క అధ్వానపరిస్థితికి కారణమని పలువురు విమర్శించారు.

స్పీకర్‌కు పోటీలేకుండా ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణ

మద్రాస్ స్పీకర్ పదవికి రాజీనామా యిచ్చిన శ్రీ ఆదిత్యన్ సూచన

మద్రాసు, ఆగస్టు 1

స్పీకర్ నియోజకవర్గంలో పోటీపెట్టకూడదనే నిర్ణయం ఏర్పడకూడదనికి తనరాజీనామా దారితీయగలదనే అభిప్రాయాన్ని నిన్న రాజీనామా చేసిన మద్రాసు శాసనసభ స్పీకర్ శ్రీ యస్. వి. ఆదిత్యన్ వ్యక్తపరచారు. అవసరమైతే యీ విషయంలో స్పీకర్ నియోజకవర్గంలో వేసిన మరో నామినేషన్ పత్రమైనదే కాకుండా ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించాలని ఆయన సూచించారు.

ప్రతిపక్ష పార్టీలు స్పీకర్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుంటే ఆయన రాజీనామాల్లో పాల్గొనకుండా ఎలా వారికి జవాబు చెప్పగలడని శ్రీ ఆదిత్యన్ ప్రశ్నించారు.

తన రాజీనామా విషయం పెన్‌కాక ఉప ఎన్నికలకు ముందు రెండు నెలల్లోపే ముఖ్యమంత్రికి తెలియచేశానని ఆయన చెప్పారు.

పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలనేఅభిలాషతో తనకు స్పీకర్‌గా ఉండటం యిష్టంలేదని అందువల్ల రాజీనామా చేయాలని శ్రీ ఆదిత్యన్ కొంతకాలంగా ఆలోచిస్తున్నారని ఆయన రాజీనామా పత్రాన్ని యిస్తూ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై విలేకరులతో చెప్పారు

శ్రీ ఆదిత్యన్‌ని మంత్రివర్గంలోకి తీసుకొంటారా అన్న ప్రశ్నకు సమాధానంగా "దయచేసి యిప్పుడే అట్టి ఊహాగానాలు చేయొద్దు" అని చెప్పారు.

శ్రీ ఆదిత్యన్, డిప్యూటీ స్పీకర్ శ్రీ గోవిందన్, ముఖ్యమంత్రితో నేటిసాయంత్రం గంటకి పైగా సంభాషణలు జరిపారు.

క్రొత్త స్పీకర్ ఎన్నిక జరిగే వరకు శ్రీ గోవిందన్ స్పీకర్ బాధ్యతలను నిర్వహిస్తారు.

లాస్ ఏంజిల్స్‌లో జాతి కలహాలు

ముగ్గురు నీగ్రోల మృతి

పలువురికి గాయాలు

లాస్ ఏంజిల్స్, ఆగస్టు 13

విశ్వ మళ్లీ లాస్ ఏంజిల్స్ నగరంలో పశ్చిమభాగాలలో జాతికలహాలు ముగ్గురు నీగ్రోలు హతులైనట్లూ, అనుగుణ పోలీసులతో సహా మొత్తం 50 మంది వరకు గాయపడినట్లు తెలుస్తున్నది.

సార్వత్రిక సమీకరణ ఉత్తర్వుల క్రింద నగరంలోకి ఆదనంగా సాయుధ పోలీసుల్ని రప్పించారు.

కల్లోలిత ప్రాంతంలోకి కంప్ర పైలట్లు, పెన్ బ్లడ్‌లైట్లు వెలుగు ప్రసరిస్తూ హెలికాప్టర్లు గస్తీ తిరుగుతున్నాయి.

పోలీసులు యిప్పటివరకు నగరంలో నీగ్రో ప్రాంతంలో 34 మంది వ్యక్తుల్ని అరెస్టు చేశారు.

యు. పి. లో 10 లక్షల ఎకరాల పంట నష్టం

9½ లక్షల మంది ప్రజలకు నిరాశ్రయం

లక్నో, ఆగస్టు 12

ఉత్తర ప్రదేశ్‌లో వరదల వలన దాదాపు 10 లక్షల యకరాలలోని పంట పూర్తిగా నాశనమయింది. 4 వేల గ్రామాలలో గల 9,50,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

గంగా నది ఇప్పటికి ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నది. గంగానది వరదల వలన బారియా, దియోరియా, బహరాంకి జిల్లాలలోని 3.70 000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

గంగా, జమ్నా నదులు కూడ పొంగుతున్నట్లుగా ఇక్కడకు అందిన సమాచారం వలన తెలిసింది.

గుజరాత్ వరదల నష్టం

అహమ్మదాబాద్, ఆగస్టు 12

దక్షిణ గుజరాత్‌లోని తపతీ, నర్మదా నదులు పొంగటం వలన కలిగిన నష్టాల వివరాలు ఇప్పటికిప్పుడే అందుతున్నాయి.

ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం సూరత్ జిల్లాలోనే దాదాపు 40 మంది తమ ప్రాణాలను కోల్పోయారు. దాదాపు 4000 ఎకరాలు వరదలో కొట్టుకొనిపోయాయి. 'ఉన్నా' పారిశ్రామిక ఎస్టేట్‌లో దాదాపు 1 కోటి రూపాయల నష్టం సంభవించి ఉంటుందని అనుకుంటున్నారు. పారిశ్రామిక ఎస్టేట్‌లోగల అనేక పరిశ్రమలకు వరదల వలన తీవ్రనష్టం సంభవించింది.

సూరత్ జిల్లాలో దాదాపు 14 000 యకరాలలోని పంట పూర్తిగా నాశనమయిందని అంచనా వేయబడింది.

అయితే ఇది కాక ఇంకా ఎక్కువగానే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చునని అధికారులు తెలియజేశారు.

థాన్ జిల్లాలో దాదాపు 80 మంది తమ ప్రాణాలను కోల్పోయి వుంటారని, దాదాపు 3.6000 ఎకరాల్లో పంట సంభవించి వుంటుందని అధికారుల ప్రాథమిక అంచనాల వలన తెలుస్తున్నది.

అంకేశ్వర్‌లో దాదాపు 1350, బ్రాచ్ నాడియాడ్ పట్టణాలలో 2000, భూగడిలో 830, అగ్రాలో 570 ఇండ్లు వరదలో కొట్టుకొని పోయాయని అధికారులు జరిపిన ప్రాథమిక సర్వేలో తెలుస్తున్నది.

వంతెనల నష్టం

వరదలవలన దక్షిణ గుజరాత్, సౌరాష్ట్రలలో దాదాపు 3 నుండి 4 కోట్ల రూపాయల విలువగల వంతెనలు కొట్టుకొనిపోయి వుంటాయని అధికారుల అంచనావలన తెలుస్తున్నది.

అనేక ముఖ్యమైన రిడ్జిలు వరదవలన పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయని, స్వతంత్ర విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ గుజరాత్ పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ తెలియచేశారు.

పరిశ్రమలకు సంభవించిన నష్టాలు వివరాలు, పేర్కొంటూగల పరిశ్రమలకు సహాయం చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది.

సహాయ కార్యక్రమాలు

వంతెన వద్ద వరదవలన కొట్టుకొనిపోయిన పొలాలలో తిరిగి నల్లకాలంలో పండే పంటలను పండించేందుకు గుజరాత్ ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుంది.

నైజీరియా-బయాఫ్రా సమాలోచనలు

కొంత అభివృద్ధి జరిగినట్లు సమాచారం

అడ్డిస్ అబాబా, ఆగస్టు 13

ఆఫ్రికా దేశాల సమైక్యతా సంస్థ మధ్యవర్తిత్వంలో అడ్డిస్ అబాబాలో జరుగుతున్న నైజీరియా - బయాఫ్రా రాజీ సంప్రదింపుల్లో నిన్న కొంత అభివృద్ధి కన్పించినట్లు తెలుస్తున్నది.

నిన్నటి సమావేశం 8 గంటల 20 నిముషాలపాటు సాగింది. రేపటి యీ సమావేశం ఎన్నడూ యింత సుదీర్ఘంగా సాగలేదు.

వాయిదాలపై ట్రాన్సిస్టరు

నెలకు 10/- చొప్పున చెల్లించి ట్రాన్సిస్టరు పొందండి. జపాన్ మోడలు 3 బాండ్ అల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర రు. 265/-.

CAPITAL TRADERS (VAV)
P. B. 1477 DELHI-6

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

పాలసీ పోయినది

శ్రీ తోట సత్యనారాయణగారి జీవితంపై డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం వారిచే జారీ చేయబడిన పాలసీ నెం. S. 12990578 పోయినదని తెలియచున్నది. ఈ నోటీసు ప్రకటించిన నెల రోజులలోపు మా శాఖాంతర్గతమయిన రాసిచో తిరిగి దీన్ని కేటు పాలసీ యివ్వబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

(సం.) యం. రామారావు.
డివిజనల్ మేనేజరు.

వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు, పోరాటశక్తులు పేజీలు 38 రు. 0-20
2. చరిత్ర నేర్పిన గుణపాఠాలు 44 0-20
3. మార్క్సిజం-లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత 25 0-20

పోస్టేజి అదనం. ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

మిరప పంటలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ!



టాటా పైసన్ ఉత్పత్తి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక వంటలకు ఇంతకుముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ చీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

టాటా పైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుమరని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించిరి.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ మిరప వంటల మీద...అత్యధిక, మంచి వంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

ROGOR

● ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy.

భారతదేశమంతటా రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది



రేపు ఈనిగువ కేంద్రాలలో ఉదయం ఆటతో ప్రారంభం
యస్.వి.ఆర్. ఫిల్మ్స్
బాంధవ్యాలు
దర్శకత్వం: యస్.వి.రంగారావు B.Sc.
నిర్మాతలు: బిడేటి సత్యనారాయణ, పుట్టా వెంకట్రావు

విజయవాడ	....	శ్రీ రామాటాకీస్
విశాఖపట్నం	....	దనపల్లా చిత్రాలయ
		శేషమహల్
గుంటూరు	....	జయశ్రీటాకీస్
రాజమండ్రి	....	సినిమా మెజిస్టిక్
కాకినాడ	....	సినిమా మెజిస్టిక్
నెల్లూరు	....	వినాయక సినిమా
తెనాలి	....	పీనస్
విజయనగరం	....	న్యూ పూర్ణాథియేటర్
ఏలూరు	....	పాండురంగా టాకీస్
భీమవరం	....	మారుతీటాకీస్
మచిలీపట్నం	....	నవకళా థియేటర్
శ్రీకాకుళం	....	శ్రీ ఆంజనేయటాకీస్
గుడివాడ	....	గౌరీశంకర్‌టాకీస్
అమలాపురం	....	శ్రీ వెంకటేశ్వరటాకీస్
		(థియేటర్ డీలక్స్)
చీరాల	....	శాంతి థియేటర్
అనకాపల్లి	....	శ్రీ పరమేశ్వరి
తణుకు	....	వెంకటేశ్వర
తిరుపతి	....	పళని పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	....	శ్రీ శాయిబాబా టాకీస్
కడప	....	రహత్
హైద్రాబాద్	....	లిబర్టీ, కమల్ టాకీస్
సికింద్రాబాద్	....	నటరాజ్
వరంగల్	....	సరోజ్‌టాకీస్

NAVRANG — పూర్ణారిదీజ్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: వేమూరిపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-1.